Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహవంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్కూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను

• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్సీ ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 336 | హైదరాబాద్ | శుక్రవారం 23 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR



జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన నోటీసు ఇస్తే

నిబంధనల ప్రకారమే నడుచుకుంటా

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 22 (ప్రజాతీర్పు)

ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు కొత్తగా అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెడితే.. నియమ నిబంధనల ప్రకారం దానిని పరిశీలిస్తామని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా గురువారం చెప్పారు. జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తప్పించేందుకు ప్రతిపక్షాలు ఇప్పటికే రెండుసార్లు ప్రయతీ?నంచాయి. మొదట లోక్‌సభ, రాజ్యసభ నోటీసులు ఇవ్వగా తిరస్కరణకు గురయ్యాయి. రెండోసారి సమరీ?పంచిన నోటీసు రాజ్యసభలో ఇంకా పెండింగ్‌లో ఉంది. ఓం బిర్లా గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఈసీపై అభిశంసన విషయంలో నిబంధనల ప్రకారమే నడుకుంటానని తేలి?చచెప్పారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియలో అక్రమాలు జరిగాయని, దీనికి బాధ్యత వహిస్తూ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు

-2వ పేజీలో



భారత్‌తో కలిసి పని చేయండి

- పోలాండ్ కంపెనీలకు ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం
- పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ తో భేటీ
- కీలక రంగాల్లో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 22 (ప్రజాతీర్పు)

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న అస్థిరత, భౌగోళిక రాజకీయాల్లో మార్పుల నేపథ్యంలో రక్షణ, అంతరిక్షం, అణుశక్తి రంగాల్లో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని భారత్, పోలాండ్ నిర్ణయించుకున్నాయి. ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ, పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ అంగీకారానికి వచ్చారు. ఇరువురు నేతలు

-2వ పేజీలో



త్వరలో రాష్ట్రానికి మోదీ, అమిత్‌షా?

- అభివృద్ధి కార్యక్రమాలతోపాటు బహిరంగసభల్లో పాల్గొనే అవకాశం


హైదరాబాద్, అక్టోబరు 22 (ప్రజాతీర్పు)

బీజేపీ అగ్రనేతలు ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా త్వరలో తెలంగాణలో పర్యటించనున్నారు. వివిధ అభివృద్ధి కా ర్యక్రమాల్లో

-2వ పేజీలో

కాంగ్రెస్‌లో ఓటమి భయం..!

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మహా గర్జన భారీ బహిరంగ సభ వేదిక ఆకస్మికంగా హైదరాబాద్ నుంచి నవంబర్ 1న ఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదానానికి మారింది. తొలత ఈ జాతీయ స్థాయి శక్తి ప్రదర్శనను తెలంగాణ రాజధాని హైదరాబాద్ వేదికగా నిర్వహించాలని భావించినప్పటికీ, అనూహ్యంగా వ్యూహాన్ని మార్చుకుని జాతీయ రాజధాని వైపు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అడుగులు వేసింది.



- హైదరాబాద్ లో సభ ఢిల్లీకి షిఫ్ట్
- ఇక్కడ అయితే ఇరకాటంలో పడతామనే..
- జన సమీకరణ బాధ్యత టీ పీ సీ సీ దే..
- ప్లాన్ మార్చుకున్న అధిష్టానం
- నవంబర్ 1న సభ

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

దీంతో తెలంగాణలోని గ్రామస్థాయి సర్పంచ్‌ల నుంచి శాసనసభ్యులు, ఎంపీలు , మంత్రుల దాకా అధికార యంత్రాంగం, పార్టీ కేడర్ అంతా హస్తిన బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ భారీ తరలింపు బాధ్యతను ఏఐసీసీ నేరుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ భుజస్కంధాలపై మోపడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

ఎందుకు వాయిదా వేసుకున్నట్లు?

ముందుగా అనుకున్నట్లుగా హైదరాబాద్‌లో ఈ సభను నిర్వహించకుండా చివరి నిమిషంలో వెనక్కి తగ్గడం వెనుక బలమైన రాజకీయ, ఆత్మరక్షణ కారణాలు ఉన్నాయనే ప్రచారం జోరందుకుంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీతో అధికారంలో ఉన్న తరుణంలో.. స్వయంగా తమ సొంత పాలన సాగుతున్న రాజధానిలోనే జాతీయ స్థాయి నిరసన లేదా ఆందోళన సభను నిర్వహిస్తే, అది విపక్షాలకు బలమైన రాజకీయ అస్త్రంగా మారే ప్రమాదం ఉందనే అభిప్రాయం వ్యక్తమైంది. "అధికారంలో ఉండి కూడా హైదరాబాద్‌లో సభ పెడుతున్నారంటే మీ ప్రభుత్వ గెలుపుపై మీకే నమ్మకం లేదా?" అని బీఆర్ఎస్, బీజేపీలు ప్రశ్నించే అవకాశం ఉందనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ అధిష్టానం ఈ వెనకడుగు వేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

గెలుపుపై అపనమ్మకం?

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్లు గడుస్తున్న సమయంలో క్షేత్రస్థాయిలో రైతుల ఎల్ నినో నష్టపరిహారం, పవర్ ట్రూ-అప్ ఛార్జీల వడ్డన , మూసీ ప్రక్షాళన వంటి అంశాలపై ప్రజల నుంచి వ్యక్తమవుతున్న అసంతృప్తి కూడా ఈ నిర్ణయంపై ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో సభ పెడితే జనసమీకరణలో ఏమాత్రం లోటుపాట్లు జరిగినా, లేదా ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉందని విపక్షాలు ట్రోల్ చేసినా అది పీసీసీ విజయంపైనే పెను సందేహాలను రేకెత్తిస్తుంది. అందుకే, అధికారంలో ఉన్న సొంత గడ్డపై ఎలాంటి రిస్క్ తీసుకోకుండా సభను నేరుగా కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీకి తరలించడమే సురక్షితమైన మార్గమని భావించారు.

నియోజకవర్గం నుంచి రైళ్లు, బస్సులు

ఢిల్లీ రామ్‌లీలా మైదాన్‌లో జరగనున్న ఈ మహా గర్జన కు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలను సైతం సమీకరిస్తుండటంతో, దీని ప్రాధాన్యత జాతీయ స్థాయికి చేరింది. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ విధానాలు, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం , నిరుద్యోగం వంటి అంశాలపై ఏఐసీసీ సమరశంఖం పూరిస్తోంది. ఈ క్రమంలోనే దక్షణాది నుంచి ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ నుంచి భారీ ఎత్తున జనసమీకరణ చేసి ఢిల్లీ పీఠాన్ని కదిలించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఏఐసీసీ భారం మోపింది. తెలంగాణ కాంగ్రెస్ కేడర్‌ను హస్తినకు తరలించే బాధ్యతను పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రం నుంచి ప్రతి నియోజకవర్గం నుంచి ప్రత్యేక రైళ్లు, బస్సులు ఏర్పాటు చేసి పదివేల మందికి పైగా ద్వితీయ శ్రేణి నేతలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లను ఢిల్లీకి తరలించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలు కచ్చితంగా తమ అనుచరగణంతో ఢిల్లీలో హాజరవ్వాలని ఇప్పటికే అంతర్గత ఆదేశాలు జారీ అయ్యాయి. దీనివల్ల హైదరాబాద్‌లో నిర్వహించాల్సిన భారాన్ని ఢిల్లీ తరలింపు ద్వారా భుజాన వేసుకున్నట్లయింది. హైదరాబాద్ సభ రద్దు వెనుక సొంత ప్రభుత్వ ప్రతిష్టను కాపాడుకునే డిఫెన్సివ్ వ్యూహం ఉన్నప్పటికీ, ఢిల్లీలో జాతీయ స్థాయి పవర్ షో ద్వారా రేవంత్ రెడ్డి సర్కార్ తన పట్టును అధిష్టానానికి నిరూపించుకోవడానికి ఇది ఒక అవకాశంగా మారింది. సొంత రాజధానిలో సభ పెట్టి ఉంటే వచ్చే విమర్శల నుంచి తప్పించుకున్న కాంగ్రెస్, ఇప్పుడు హస్తినలో ఏ స్థాయిలో జన సమీకరణ చేసి తన శక్త్యనుయుక్తులను నిరూపించుకుంటుందో నవంబర్ 1 నాటి మహా గర్జన స్పష్టం చేయనుంది.

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక

- అలయ్ బలయ్ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల వారసత్వంగా నిలుస్తోంది
- బతుకమ్మ, బోనాలు సాంస్కృతిక పరంపరను చాటుతున్నాయి: గవర్నర్ శివప్రతాప్ శుక్లా

హైదరాబాద్, అక్టోబరు 22 (ప్రజాతీర్పు)



భారతదేశ భిన్నత్వంలో ఏకత్వం భావనకు నిలువెత్తు సుందరరూపం...తెలంగాణ సంస్కృతీసంప్రదాయాల వారసత్వం 'దత్తన్న అలయ్-బలయ్' కార్యక్రమంలో సాక్షాత్కరిస్తోందని గవర్నర్ శివప్రతాప్ శుక్లా కొనియాడారు. అన్ని రాష్ట్రాల విశిష్ట సాంస్కృతిక వారసత్వా లను గౌరవించడమే భారత్ ఐకమత్యానికి చిహ్నమన్నారు.గురువారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 'నషా ముక్త్ భారత్--వికసిత్‌భారత్ 2047'నినాదంతో నిర్వహించిన దత్తన్న అలయ్ బలయ్ కార్యక్రమంలో గవర్నర్ మాట్లా డారు. తెలంగాణ బతుకమ్మ, బోనాలు వంటివి ప్రజల సాంస్కృతిక పరంపర, సామూహిక ఐక్యతను చాటుతున్నాయని చెప్పారు. రాజకీయ విభేదాలు, వైరుధ్యాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపైకి తెచ్చి సామాజిక ఐక్యత సందేశాన్ని అలయ్ బలయ్ ఇస్తోందన్నారు. 2005లో బండారు దత్తా త్రేయ ప్రారంభించిన ఈ ఘనమైన కార్యాన్ని ఫౌండేషన్ ద్వారా ఆయన కుమార్తె బండారు విజయలక్ష్మి ముందుకు

-2వ పేజీలో



బీసీ-ఏలోకి ముదిరాజ్‌లు!

- పండుగ సాయన్న జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా
- 40 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ సమస్యకు పరిష్కారం చూపామని వెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 22 (ప్రజాతీర్పు)

ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-ఏ గ్రూపులో చేర్చే అంశంపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గురువారం రవీంద్ర భారతిలో జరిగిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన.. ముదిరాజ్‌లు సహా వివిధ కులాల వర్గీకరణ అంశంపై ప్రభుత్వం పక్కా ప్రక్రియను

-2వ పేజీలో

సామాన్యుడికి సన్న బియ్యం షాక్..!

రాష్ట్రంలో సన్న బియ్యం ధరలు సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో సతమతమవుతున్న ప్రజలకు బియ్యం రేట్లు మరింత భారంగా మారాయి. బహిరంగ మార్కెట్‌లో సూపర్ ఫైన్ రకం బియ్యం కిలో ధర రూ.90 నుంచి రూ.95 వరకు చేరగా.. సూపర్ ఫైన్ మీడియం రకం రూ.85 నుంచి రూ.90, ఫైన్ రకం రూ.78 నుంచి రూ.80 వరకు పలుకుతున్నది.



- కిలో రూ.95..
- సెంచరీ దిశగా పరుగులు.. ఎల్‌నినో బూచి చూపి వ్యాపారుల దందా!
- వారంలో 25 కిలోల బ్యాగ్‌పై రూ.450 పెంపు..
- కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు ఆరోపణలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

ధరలు ఇలాగే పెరిగితే సన్న బియ్యం కిలో ధర రూ.100కు చేరడానికి ఎంతో దూరంలో లేదనే ఆందోళన వ్యక్తమవుతున్నది. మరోవైపు.. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, వరి సాగు 15 లక్షల ఎకరాలు తగ్గిందని, దిగుబడి గణనీయంగా తగ్గుతుందనే అంచనాల నేపథ్యంలో

-2వ పేజీలో

సామాన్యుడికి సన్న బియ్యం షాక్..!

(మొదటి పేజీ తరువాయి)

దీన్ని వ్యాపారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మార్కెట్‌లో బియ్యం నిల్వలు తగ్గుతున్నాయనే ప్రచారం ధరల పెరుగుదలకు మరింత ఆజ్యం పోస్తున్నది. ఇదే అదునుగా ఎల్‌నినో బూచి చూపి ఇష్టారాజ్యంగా ధరలు పెంచుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే, కొత్త బియ్యం వచ్చే వరకు ఈ సమస్య తప్పదని నిపుణులు అంటున్నారు. సన్న బియ్యం ధరలు గత వారం రోజులుగా పెరుగుతూ మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్‌ను తలకిందులు చేస్తున్నాయి. ఇటీవల 25 కిలోల బియ్యం బ్యాగ్ ధర రూ.2 వేలుగా ఉండగా.. బుధవారం నాటికి రూ.2,450కు చేరినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. హోల్‌సేల్ మార్కెట్‌లోనూ క్వింటాల్ బియ్యంపై సుమారు రూ.1,200 వరకు పెరుగుదల కనిపిస్తున్నది. హెచ్‌ఎంటీ, బీపీటీ, ఆర్‌ఎన్‌ఆర్ (తెలంగాణ సోనా) వంటి సన్న రకాలతోపాటు ప్రీమియం రకాల ధరలు ఎగబాకుతున్నాయి. రిటైల్ మార్కెట్‌లో ప్రస్తుతం ఫైన్ రకం బియ్యం కిలో రూ.80కి పైగా అమ్ముతున్నట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. నాణ్యత, బ్రాండ్, పాలిషింగ్, ప్యాకింగ్‌ను బట్టి ధరల్లో వ్యత్యాసం ఉంటున్నది. జై శ్రీరామ్ వంటి ప్రీమియం రకాల ధరలు మరింత ఎక్కువగా ఉన్నాయి. దీంతో నెలనెలా బియ్యం కొనుగోలు చేసే మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్ తలకిందులవుతున్నది.

మూడు నెలల్లో రూ.3 వేలు హైక్

సన్న బియ్యం ధరలు జూలై నుంచి క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. ముఖ్యంగా ప్రీమియం రకం జై శ్రీరామ్ ధరలో భారీ మార్పు కనిపిస్తున్నది. జూన్‌లో క్వింటాల్ ధర రూ.5,600 నుంచి రూ.6,300 మధ్య ఉండగా.. ఆగస్టు నాటికి రూ.6,300కు చేరింది. అక్టోబర్‌లో నాణ్యత, బ్రాండ్‌ను బట్టి రూ.8,400 నుంచి రూ.9,200 వరకు పలుకుతున్నది. అంటే మూడు నెలల్లోనే క్వింటాల్‌పై దాదాపు రూ.3 వేల వరకు పెరిగింది. హెచ్‌ఎంటీ, బీపీటీ, ఆర్‌ఎన్‌ఆర్ వంటి రకాల ధరలు భారీగా పెరిగాయి. జూన్‌లో క్వింటాల్ రూ.4,600 నుంచి రూ.5,500 మధ్య ఉన్న కొన్ని రకాల ధరలు ప్రస్తుతం రూ.7 వేల నుంచి రూ.8 వేల వరకు పలుకుతున్నాయి. కొన్ని ప్రీమియం రకాల ధరలు రూ.9 వేల మార్కును దాటాయి.

కృత్రిమ కొరత!

బియ్యం ధరల పెరుగుదలకు వ్యాపారులు ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం లోటు, సాగునీటి కొరత, వరిసాగుపై అనిశ్చితి కారణాలుగా చూపుతున్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులతో పంటల సాగు విస్తీర్ణం తగ్గడం, సన్న వడ్ల దిగుబడులు తగ్గి భవిష్యత్తులో బియ్యం కొరత ఏర్పడుతుందనే ప్రచారం ధరలపై ప్రభావం చూపుతున్నది. మరోవైపు.. పాత ధాన్యం నిల్వలు తగ్గడం, కొత్త ధాన్యం పూర్తిగా మార్కెట్‌కు చేరకపోవడం కూడా ధరల పెరుగుదలకు కారణమని చెబుతున్నారు. కొత్త ధాన్యాన్ని మిల్లింగ్ చేసిన వెంటనే సరఫరా చేయకపోవ డంతో వ్యాపారులు జిమ్మిక్కులకు పాల్పడుతున్నారని, బియ్యం నిల్వలను పెంచుకుంటూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారన్న ప్రచారం జరుగుతున్నది.

ప్రీమియం రకాలపై కన్ను

నగరాలు, పట్టణాల్లో సన్నగా ఉండి, వండినప్పుడు గింజ నాణ్యతగా కనిపించే బియ్యానికి ఎక్కువ డిమాండ్ ఉంది. దీంతో జై శ్రీరామ్ వంటి ప్రీమియం రకాల ధరలను వ్యాపారులు భారీగా పెంచుతున్నారు. సాధారణ సన్న బియ్యం ధరలు పెరగడంతో తక్కువ ధరకు లభించే ప్రత్యామ్నాయ రకాల కోసం వినియోగదారులు వెతుకుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ మొత్తంలో బియ్యం వినియోగించే కుటుంబాలు, హాస్టళ్లు, చిన్న హోటళ్లు, మెస్‌లపై భారం పడుతుంది. కొందరు హోటళ్లు, మెస్‌ల నిర్వాహకులు ధరలు పెంచడం ద్వారా ఈ అదనపు భారాన్ని వినియోగదారులపై మోపే అవకాశం ఉంది. మార్కెట్‌లో సరఫరాలను సమీక్షించి అక్రమ నిల్వలపై తనిఖీలు చేపట్టాలని, ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

బీసీ–ఏలోకి ముదిరాజ్‌లు!

(మొదటి పేజీ తరువాయి)

అనుసరిస్తుందన్నారు. బీసీ--డీ నుంచి మరో గ్రూపులోకి మార్చే అంశంపై గతంలో సరైన లెక్కలు లేకపోవడం వల్ల న్యాయస్థానాలు తిరస్కరించాయని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన ప్రాతిపదికగా భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా ముదిరాజ్‌లను గ్రూపు--ఏలోకి మార్చడంపై సమగ్రంగా అధ్యయనం చేస్తామన్నారు. న్యాయ నిపుణులు, అధికారులతో సంప్రదింపులు జరిపిన తర్వాత మంత్రివర్గంలో చర్చించి ముదిరాజ్‌లకు న్యాయం జరిగేలా సరైన నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ముదిరాజ్‌లను బీసీ--ఏ గ్రూపులో చేర్చడం ద్వారా గంగపుత్రులకు అన్యాయం జరుగుతుందన్న అనుమానాలు, అపోహలు ఉన్నాయని.. ఆ వర్గాలతో చర్చించి వారి సందేహాలను నివృత్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సూచించారు.

జనగణనలో కులగణన చేసి చూపించాం

స్వతంత్ర భారతదేశంలో ఎవరూ చేయని విధంగా జనగణనలో కులగణన చేసి చూపించామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. వందేళ్ల క్రితం బ్రిటిష్ ప్రభుత్వం కులగణన చేసిందని గుర్తుచేస్తూ 2024 ఫిబ్రవరి 4న కమిషన్ ఏర్పాటు చేసి సరిగ్గా ఏడాదికి (2025 ఫిబ్రవరి 4 నాటికి) కులగణన లెక్కలు పూర్తి చేసి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. ఆ కులగణన లెక్కలే బలహీన వర్గాలకు ధైర్యాన్ని, హక్కులను డిమాండ్ చేసే అవకాశాన్ని కల్పించాయని పేర్కొన్నారు. ఎక్కడైనా చిన్నపాటి పొరపాట్లు ఉంటే ఆ లెక్కలను సవరించుకోవడం మన బాధ్యతని చెప్పారు. 40 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సమస్యను ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పరిష్కరించిందని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఇలాంటి జటిలమైన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని వివరించారు.

సంక్షేమ పథకాలు రెట్టింపు

గత పాలకులు దివంగత ఎన్టీఆర్, వైఎస్సార్ నుంచి కేసీఆర్ వరకు అమలు చేసిన సంక్షేమ పథకాలేవీ రద్దు చేయలేదని.. వాటిని మరింత మెరుగ్గా రెట్టింపు చేసి అమలు చేయడంతోపాటు కొత్త పథకాలను ప్రవేశపెట్టామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. వైఎస్సార్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తే.. ఇప్పుడు 200 యూనిట్లలోపు వాడే 55 లక్షల కుటుంబాలకు ఉచితంగా గృహ విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. రూ. 2 లక్షలు ఉన్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచామని.. షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి వంటి ఏ పథకాన్నీ నిలిపివేయలేదని సీఎం స్పష్టం చేశారు. మంచిపని ఎవరు చేసినా వాటిని మరింత మెరుగ్గా చేసి అమలు చేశామే తప్ప ఏ ఒక్కటీ ఆపలేదని తేల్చిచెప్పారు.

కనుమరుగైన పోరాటయోధుల చరిత్ర వెలికితీస్తాం

చరిత్రలో కనుమరుగైన పోరాటయోధుల చరిత్రను బయటకు తీస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కొందరు బహుజన యోధుల చరిత్రను కనుమరుగు చేశారని.. జాతి కోసం జీవితాంతం తపించి సర్వం త్యాగం చేసిన వారికి చరిత్రలో స్థానం లేకపోతే ఈ నేల ఉన్నా లేకపోయినా ఒకటేనని వ్యాఖ్యానించారు. సర్వాయి పాపన్న గౌడ్, దొడ్డి కొమురయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, జ్యోతిరావు ఫూలే, చాకలి ఐలమ్మ వంటి ఎంతో మంది.. బహుజనుల కోసం పోరాటం చేశారని గుర్తుచేశారు. సర్వాయి పాపన్నగౌడ్, జ్యోతిరావు ఫూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేసినట్లుగానే ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలను కూడా ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, ఈటల రాజేందర్, సలహాదారు వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండుగ సాయన్నపై రూపొందించిన పాటల ఆల్బమ్‌ను సీఎం ఆవిష్కరించారు.

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లడం అభినందనీయమని చెప్పారు. అలయ్‌బలయ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడుబండారు దత్తా తత్రేయ మాట్లాడుతూ ఇది కుల,మతాలు, రాజకీ యాలు, ప్రాంతాలకతీతంగా కలిసే వేదిక అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు కలిసి మెలసి ఉండాలని, అభివృద్ధి చెందాలని తన ఆకాంక్షను వెలిబుచ్చారు. అలయ్‌బలయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి మాట్లా డుతూ తెలంగాణ అంటే సుక్క, ముక్క కాదని అన్యా యానికి తలవంచని ఆత్మగౌరవం, అధర్మాన్ని ఎదిరించే ధీరత్వానికి ప్రతీక అన్నారు. తెలంగాణ డప్పులో ఉన్న విన్యాసం మరెక్కడా లభించదని, తెలంగాణ ఒగ్గులో ఉన్నంత ఊపు మరోచోట ఉండదని చెప్పారు.

పంజాబ్‌కు మత్తే పెద్ద విపత్తు

ప్రస్తుతం మాదకద్రవ్యాల ముప్పు నుంచి యువతను తప్పించడమే పంజాబ్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య, సవాల్‌గా మారిందని ఆ రాష్ట్ర గవర్నర్ గులాబ్‌చంద్ కఠా రియా ఆవేదన వెలిబుచ్చారు. పంజాబ్ దేశ సరిహద్దు రాష్ట్రం కావడంతో భారత్‌ను ఆయుధాలతో ఓడించలేక నవయువత ను డ్రగ్స్‌కు బానిసలుగా చేసి నిర్వీర్యాలను చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. అలయ్‌బలయ్ ద్వారా విభిన్న కళా రూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నివర్గాల వారిని ఒకవేదికపైకి తీసుకొచ్చి ఐక్యతను చాటడం గొప్ప విష యమని చెప్పారు.

మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు మాట్లాడు తూ ఇది కేవలం ఉత్సవం కాదని, భిన్నత్వంలో ఏక త్వాన్ని ఆచరణలో చూపి, కులమతాలకు అతీతంగా ఆత్మీయతకు నిలువుటద్దంగా నిలుస్తుందన్నారు.

దేశంలో హిందువులు మెజారిటీగా ఉన్నన్ని రోజులే సెక్యు లరిజం కొనసాగుతుందని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అనేక దేశాల్లో మైనారిటీలు పండుగలు జరుపుకోవాలంటేనే భయపడే పరిస్థితి ఉందన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లా డుతూ ఇది రాజకీయవేదిక కాదని, పార్టీలు, సిద్ధాంతాలకు అతీతంగా మానవత్వం పరిమళించే వేదిక అన్నారు. బండారు విజయలక్ష్మి, డా.బి.జిగ్నేశ్‌రెడ్డి దంపతుల కుమార్తెలు జశోధర, వేదాంశి వందేమాతరం పూర్తిగీతం ఆలపించగా, గవర్నర్లు శివప్రతాప్ శుక్లా, గులాబ్‌చంద్ కఠారియాలు జ్యోతి ప్రజ్వలన చేసి అలయ్ బలయ్‌ను ప్రారంభించగా, ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మాజీ గవర్నర్ సీహెచ్ విద్యా సాగర్‌రావు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వసలహాదారులు కె.కేశవరావు, వి.హనుమంతరావు, ఏపీ జితేందర్‌రెడ్డి, ఎంపీలు డా.కె.లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, డీకే అరుణ, ఎం.రఘునందన్‌రావు, మాజీమంత్రి కె.జానారెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పైడి రాకేశ్‌రెడ్డి, పాల్వాయి హరీశ్‌బాబు, ఎమ్మెల్సీలు డా.చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమరయ్య, సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశ్రీ జీవీరావు వేమూరి రామకోటేశ్వరరావు, 2026 ఆసియాడ్ లో రెండు స్వర్ణాలు గెలిచిన ఆర్చర్ తానిపర్తి చికితారావు, టైక్వండో కోచ్ కొండా సహదేవ్, ఉత్తమ ఉపాధ్యాయిని కొంపల్లి భవాని, పులిరాజు, సయ్యద్ ఖాలిద్ షహబాద్‌లను సన్మానించారు.


భారత్‌తో కలిసి పని చేయండి

(మొదటి పేజీ తరువాయి)

గురువారం ఢిల్లీలో సమావేశమయ్యారు. భారత్, పోలాండ్ సంబంధాల్లో పురోగతిపై చర్చించారు. అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. డొనాల్డ్ టస్క్ తో భేటీ అనంతరం మోదీ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలనను తమ రెండు దేశాలు సంపూర్ణంగా విశ్వసిస్తున్నాయని తెలిపారు. ఉక్రెయిన్‌తోపాటు పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు జరిగే ప్రతి ప్రయత్నానికీ మద్దతు ఇస్తున్నామని తెలియజేశారు. భారత్, పోలాండ్ మధ్య రక్షణ, అంతరిక్షం, అణుశక్తి రంగాల్లో సంబంధాలను మరింత బలోపేతం చేసు కోవాలని నిర్ణయించామని చెప్పారు. ఆయా వ్యూహాత్మక రంగాలన్నింటిలోనూ భారత్‌తో కలిసి పనిచేయాలని, అభివృద్ధి, ఉత్పత్తిలో పాలుపంచుకోవాలని పోలాండ్ కంపెనీలను మోదీ ఆహ్వానించారు. కీలక ఖనిజాలు, బొగ్గుతో సహజ వాయువు ఉత్పత్తిలో పోలాండ్ నైపణ్యాన్ని ఉపయోగించుకుంటామని వివరించారు.

భాగస్వామ్యానికి కొత్త అవకాశాలు

భారత్, పోలాండ్ దేశాల మధ్య స్నేహం కేవలం దౌత్య సంబంధాలపైనే కాకుండా.. మానవత్వం, కరుణ అనే ఉమ్మడి వారసత్వంపై ఆధారపడి ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జామ్‌నగర్, కొల్హాపూర్ రాజ కుటుంబాలు వేలాది మంది పోలాండ్ పిల్లలకు, కుటుంబాలకు భారతదేశంలో ఆశ్రయం కల్పించాయని గుర్తుచేశారు. 2022లో ఉక్రెయిన్ నుంచి భారత విద్యార్థులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి రావడానికి పోలాండ్ సహకారం అందించిందని అన్నారు. మానవతా స్ఫూర్తిని చాటుకుందని కొనియాడారు. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న ఆర్థిక సంబంధాల గురించి మోదీ ప్రస్తావించారు. ప్రపంచం ప్రస్తుతం అనిశ్చితిని ఎదుర్కొంటోందని చెప్పారు. ఇలాంటి సమయంలో కూడా భారత్, పోలాండ్ దేశాలు వృద్ధి, సాంకేతికత, ఆవిష్కరణలకు ముఖ్యమైన కేంద్రాలుగా ఎదుగుతున్నాయని హర్షం వ్యక్తంచేశారు. రెండు దేశాల ఆర్థిక బలం నానాటికీ పెరుగుతోందని వెల్లడించారు. తద్వారా భారత్--పోలాండ్ భాగస్వామ్యానికి కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలియజేశారు. భారత్--యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఈ అవకాశాలను మరింత విస్తరించిందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత భారతదేశం నుంచి పోలాండ్‌కు ఎగుమతులు భారీగా పెరుగుతాయని మోదీ స్పష్టంచేశారు. రైల్వేలు, రవాణా, తయారీ, ఆహార శుద్ధి, బయోటెక్ వంటి రంగాల్లో పోలాండ్ నుంచి కొత్త పెట్టుబడులను ఆకర్షిస్తామని తెలిపారు. ప్రపంచం కోసం సప్లై చైన్లను అభివృద్ధి చేయడానికి, 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలనే ఉమ్మడి లక్ష్యాన్ని సాధించడానికి భారత్, పోలాండ్ కలిసి పనిచేస్తాయని ప్రధానమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.



ఉత్తరప్రదేశ్ ఎన్నికలపై ప్రియాంక గురి

- సమాజ్‌వాదీ పార?టతో పొత్తు చర్చలకు సారథ్యం
- కనీసం 125 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయాలని యోచన

న్యూఢిల్లీ: వచ్చే ఏడాదిలో జరిగే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో నేపథ్యంలో సమాజ్‌వాదీ పార?టి(ఎస్పీ)తో పొత్తు చర్చలకు కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సారథ్యం వహించే అవకాశాలున్నాయి. ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తో జరిగే చర్చల్లో ఆమె క్రియాశీల పాత్ర పోషించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ఇటీవల ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ నేతలతో ప్రియాంక గాంధీ సుమారు మూడు గంటలపాటు సమావేశమయ్యారు. దాదాపు 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ బలాబలాలు, గత ఎన్నికల ఫలితాలు, ఈసారి గెలుపు అవకాశాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. వీటిని మూడు విభాగాలుగా వర్గీకరించి, సీట్ల జాబితాను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. పొత్తులో భాగంగా కనీసం 125 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. పరిస్థితిని బట్టి 150 స్థానాలు కోరే అవకాశం ఉంది. గత ఎన్నికల్లో తమకు అనుకూలంగా ఫలితాలు వచ్చిన నియోజకవర్గాలతోపాటు, పార్టీ సీనియర్ నేతలకు పట్టున్న ప్రాంతాలపైనా ప్రియాంక ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి. రాయ్‌బరేలీ, అమేథీ, సహారన్‌పూర్ వంటి ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు బలం ఉన్న కొన్ని అసెంబ్లీ స్థానాల కోసం పట్టుబట్టనున్నట్లు సమాచారం. 2024 లోక్‌సభ ఎన్నికలు, 2017 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఫలితాలను ప్రాతిపదికగా తీసుకొని నియోజకవర్గాలను ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని ప్రతి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక అసెంబ్లీ స్థానంలో పోటీ చేయాలని ప్రియాంక వ్యూహం రచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో సీట్ల సర్దుబాటుపై నవంబరులోగా స్పష్టత తీసుకొచ్చే దిశగా ఆమె కసరత్తు చేస్తున్నారు. త్వరలో మిత్రపక్షాలతో కీలక చర్చలు ప్రారంభం కానున్నట్లు తెలిసింది.

ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవాల్లో మచ్చార్‌తో కలిసి జ్యోతి వెలిగించండి

- ప్రధాని మోదీకి నెతన్యాహు ఆహ్వానం



న్యూఢిల్లీ: ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జ్యోతి వెలిగించడానికి రావాలని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు భారత ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించారు. ఫ్లై దుబాయ్ విమానంలో సహ పైలట్ దాడిని ఎదుర్కొని, 174 మంది ప్రయాణికులను రక్షించిన భారత కెప్టన?టన్ స్మిత్ మచ్చార్‌తో కలిసి ఇజ్రాయెల్‌కు రావాలని, ఇద్దరు కలిసి జ్యోతి వెలిగించాలని కోరారు. నెతన్యాహు గురువారం మోదీతో ఫోన్‌లో మాట్లాడారు. పశ్చిమాసియా పరిణామాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఆ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని తక్షణమే పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని వారు తేల్చిచెప్పారు. అలాగే భారత్--ఇజ్రాయెల్ సంబంధాల్లో కొనసాగుతున్న పురోగతిని మోదీ, నెతన్యాహు స్వాగతించారు. ఇరు దేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి తాము కట్టుబడి ఉన్నట్లు స్పష్టంచేశారు. నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడిన అనంతరం మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. భారత్, ఇజ్రాయెల్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిని తాము సమీక్షించామని తెలిపారు. ఇరుదేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన నోటీసు ఇస్తే నిబంధనల ప్రకారమే నడుచుకుంటా

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. రాజ్యాంగం, ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ), ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన చట్టం ప్రకారం.. పదవిలో ఉన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై అభిశంసన ప్రవేశపెట్టిన విధంగానే పార్లమెంట్ ద్వారా మాత్రమే సీఈసీని తొలగించవచ్చు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల(నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టం--2023 ప్రకారం.. సీఈసీ లేదా ఎన్నికల కమిషనర్ రాష్ట్రపతికి లిఖితపూర్వకంగా రాజీనామా సమరీ?పంచి, పదవి నుంచి తప్పుకోవచ్చు. సుప్రీంకోర్టుకు సంబంధించిన 124వ అధికరణం ప్రకారం.. సుప్రీంకోర్టు న్యాయమూర్తిని పదవి నుండి తొలగించాలంటే అందుకు తగిన కారణాలు (ప్రవర్తనా లోపం లేదా అసమర్థత) ఉండాలి. పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతి సభలోనూ హాజరై ఓటు వేసిన సభ్యుల్లో కనీసం మూడింట రెండు వంతుల మెజారిటీతో తీర్మానం ఆమోదం పొందాలి. అటువంటి తీర్మానాన్ని రాష్ట్రపతికి సమర్పించిన తర్వాత.. రాష్ట్రపతి జారీ చేసే ఉత్తర్వు ద్వారా మాత్రమే సుప్రీంకోర్టు న్యాయమూర్తిని పదవి నుండి తొలగించవచ్చు. ఒకవేళ ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించాలనుకుంటే ఇదే ప్రక్రియను పాటించాల్సి ఉంటుంది.

త్వరలో రాష్ట్రానికి మోదీ, అమిత్‌షా?

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొనడంతోపాటు, కార్యకర్తల సమావేశంలో పాల్గొనేందుకు నవంబర్‌లో అమిత్‌షా రాష్ట్రానికి రానున్నట్టు సమాచారం. గతంలో ఖరారైన అమిత్‌షా తెలంగాణ పర్యటన అనివార్య కారణాల వాయిదా పడిన విష యం తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చే నెల్లో ఆయన కచ్చితంగా రాష్ట్రానికి వచ్చే అవకాశముందని అంటున్నారు. బీజేవైఎం కార్యకర్తల సమావేశంలో పాల్గొనడంతోపాటు, వచ్చే ఎన్నికలకు రాష్ట్ర పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసేందుకు అమిత్‌షా రానున్నట్టు పార్టీవర్గాల సమాచారం. ఓ టీవీ చానెల్ నిర్వహిస్తున్న 'కోటి దీపోత్సవం' కార్యక్రమానికి అమిత్‌షా హాజరుకా వొచ్చని తెలుస్తోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ లేదా కరీంనగర్‌లో భారీ బహిరంగసభ నిర్వహించే అవకాశం ఉంది. అదేవిధంగా డిసెంబర్‌లో ప్రధాని మోదీ రాష్ట్రంలో పర్యటిస్తారని, వరంగల్ విమానాశ్రయ శంకుస్థా పన, కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభం సమ్మక్క--సారక్క గిరిజన కేంద్రీయ విశ్వవి ద్యాలయం ప్రారంభం, నేషనల్ హైవేల ప్రారంభోత్సవాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని పార్టీనేతలు చెబుతున్నారు. ప్రధాని పర్య టన సందర్భంగా హైదరాబాద్ లేదా వరంగల్‌లో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతోపాటు బహిరంగసభ నిర్వహించవచ్చని తెలుస్తోంది. ఈ సభ ద్వారా కాంగ్రెస్, ఇండి కూటమి చేస్తున్నవ్య తిరేక ప్రచారాన్ని ఎండగట్టడంతో పాటు రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరే అవకాశం ఉందని పార్టీ నాయకులు అంటున్నారు. కాంగ్రెస్, ఇతర విపక్షాలు, సీజేపీ చేస్తున్న ప్రచారం ప్రజల్లోకి వెళ్లడంతోపాటు ప్రభావం చూపుతు న్నట్టు అంతర్గత నివేదికలందాయి. దీంతోబీజేపీ జాతీయ స్థాయిలో అప్రమత్తమైంది. ఇందులో భాగంగానే రాబోయే రోజుల్లో మోదీ, అమిత్‌షాతోపాటు పలువురు కేంద్రమంత్రు లు, ముఖ్యనేతలు రాష్ట్రానికి రానున్నట్టుగా తెలుస్తోంది.

దసరా సెలవులు ముగింపు.. ఈ రోజు నుంచి కాలేజీలు, రేపటి నుండి పాఠశాలలు పునఃప్రారంభం

నర్సంపేట అక్టోబర్ 22 ప్రజా తీర్పు క్రైమ్ న్యూస్ రిపోర్టర్ వెంకట్)




తల్లిదండ్రులు విద్యార్థులను సిద్ధం చేయాలి – –నర్సంపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సంగని కుమారస్వామి దసరా సెలవులు ముగియడంతో విద్యాసంస్థలు తిరిగి ప్రారంభం కానున్నాయి. 22 అక్టోబర్ నుండి కళాశాలలు, 23 అక్టోబర్ నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు తిరిగి తరగతులకు హాజరయ్యేందుకు సిద్ధం కావాలని నర్సంపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సంగని కుమారస్వామి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దసరా సెలవుల అనంతరం విద్యార్థులు సమయపాలన పాటిస్తూ క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావాలని ఒక ప్రకటన లో తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలు, కళాశాలలకు పంపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. విద్యార్థులు సెలవుల అనంతరం చదువుపై దృష్టి సారించి, ఉపాధ్యాయులు సూచించే విద్యా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువు, క్రమశిక్షణ, హాజరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో వ్యవహరించాలని సంగని కుమారస్వామి సూచించారు.

జపాన్‌లో మెరిసిన గిరిజన బిడ్డ.. పారా ఏషియన్ అథ్లెటిక్స్‌లో మట్టిలో మాణిక్యం బానోతు అకిరా నందన్‌కు స్వర్ణ పతకం.

- 400 మీటర్ల పరుగులో బంగారు పతకం కైవసం..
- జంగాలపల్లి తండా నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడా ప్రతిభ.

నర్సంపేట అక్టోబర్ 22 ప్రజా తీర్పు క్రైం న్యూస్ ప్రతినిధి వెంకట్):



గిరిజన బిడ్డ అంతర్జాతీయ క్రీడా వేదికపై సత్తా చాటాడు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం జంగాలపల్లి తండాకు చెందిన బానోతు అకిరా నందన్ జపాన్ నాగోయా లో జరిగిన పారా ఏషియన్ అథ్లెటిక్స్ పోటీల్లో 400 మీటర్ల పరుగులో స్వర్ణ పతకం సాధించి భారత దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి, తన స్వగ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో తన ప్రతిభను చాటుతూ బంగారు పతకాన్ని సాధించడం విశేషం. మారుమూల తండా నుంచి అంతర్జాతీయ క్రీడా వేదికపైకి ఎదిగి స్వర్ణ పతకాన్ని అందుకోవడం గిరిజన యువతలో స్ఫూర్తిని నింపుతోంది. అకిరా నందన్ సాధించిన ఈ విజయం పట్టుదల, కృషి ఉంటే లక్ష్యాన్ని చేరుకోవచ్చని నిరూపిస్తోంది. జంగాలపల్లి తండాకు చెందిన అకిరా నందన్ అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించడంతో స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన విజయంపై గ్రామస్థులు, గిరిజన సంఘాల నాయకులు, క్రీడాభిమానులు అభినందనలు తెలియజేస్తున్నారు. తండా నుంచి జపాన్ వరకు.. స్వర్ణ పతకంతో మెరిసిన అకిరా నందన్ విజయం గిరిజన సమాజానికి గర్వకారణం. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.



ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనంపైచర్యలుతీసుకోవాలి

- ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్‌పైకేసునమోదు చేయాలి.
- టేకులపల్లి పోలీసులకు బీజేపీ నాయకుల ఫిర్యాదు

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) అక్టోబర్ 22

దసరా పండుగ సందర్భంగా కొత్తగూడెంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిమను రావణాసురుడితో పోలుస్తూ దహనం చేశారనే ఆరోపణలపై చీఖ× భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్‌తో పాటు సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు టేకులపల్లి మండల అధ్యక్షుడు తేజావత్ శంబు నాయక్, జిల్లా కార్యదర్శి బోడా పుణ్య నాయక్ ఆధ్వర్యంలో టేకులపల్లి మండల పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కి ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోదీని రావణాసురుడితో పోలుస్తూ ప్రతిమను దహనం చేయడం కోట్లాది మంది హిందువుల మనోభావాలను కించపరిచే చర్యగా తాముభావిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఉన్నప్పటికీ, ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యలపై చట్టప్రకారం విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.రాజకీయ ప్రయోజనాల కోసం ఇలాంటి నిరసన కార్యక్రమాలు చేపట్టడం సరికాదని వారు అభిప్రాయపడ్డారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోడా పుణ్య నాయక్, గిరిజన మోర్చా జిల్లా నాయకులు రవి రాథోడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ తరావత్ బాలాజీ నాయక్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బోడా గంగానాయక్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బోడా నవీన్ నాయక్, మండల సీనియర్ నాయకులు చిక్కా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట ఎస్సైగా డి. నిహారిక

నర్సంపేట రూరల్,అక్టోబర్ 22, ప్రజా తీర్పు ప్రతినిధి:



నర్సంపేట పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా డి నిహారిక నేడు పదవి బాధ్యతలు నిర్వహించారు. ఎస్సై బదిలీలో భాగంగా మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించిన డి హారిక నర్సంపేట పట్టణానికి వచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణ కు తమవంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీసులకు కలవాలని తెలిపారు.

పేదలకు అండగా సి ఎం సహాయనిధి

- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.
- 111 మంది లబ్ధిదారులకు రూ.52.04 లక్షల చెక్కుల పంపిణీ...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 22.



జగిత్యాల పట్టణంలోని మోతే రోడ్డు జిల్లా పార్టీ కార్యాలయంన గురువారం జగిత్యాల పట్టణానికి చెందిన 111 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.52,04,450 విలువైన చెక్కులను జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. చికిత్స ఖర్చుల భారంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ భరోసా కల్పిస్తోందని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి ద్వారా సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ఏ ఎం సి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి పాక్స్ చైర్మెన్ దామోదర్ రావు మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ టి పి సి సి సెక్రటరీ బండ శంకర్ గట్టు సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 22.



నిజాం నిరంకుశత్వానికి,భూస్వామ్య వ్యవస్థ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి, ఆకలితో అలమటించే నిరుపేదల కడుపు నింపిన బహుజన వీరుడు ప్రజా వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్ 'పండగ సాయన్న' జయంతి ఉత్సవాలను గురువారం జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ

ప్రజా వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్ గా పిలవబడే పండుగ సాయన్న నిజాం నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా అణగారిన వర్గాల ఆకలి తీర్చేందుకు ఆనాడు నిజం ప్రభువుల ధాన్యం కారాగాన్ని కొలగొట్టి వాటిని పేదలకు పంచి పెట్టేవాడు అని అన్నారు. ధనవంతుల నుండి, పెట్టుబడుదారుల వ్యవస్థ నుండి భూస్వాముల నుండి, అణగారిన వర్గాలను అణిచివేతకు గురి కాకుండా వారి పై తిరుగుబాటు చేశాడన్నారు. తెలంగాణ ప్రాంత వాసిగా మహబూబ్ నగర్ జిల్లాలో పుట్టిన పండుగ సాయన్న నిజాం పాలన పై అలుపెరుగని పోరాటం చేశాడని ఆయన చిన్నప్పటి నుండే పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప మహనీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, కలెక్టరేట్ ఏ ఓ కిషన్, సిబ్బంది , బీసీ సంఘాల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీష్ రావుకు దసరా శుభాకాంక్షలు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్

పఠాన్ చెరు, అక్టోబర్ 22 ప్రజా తీర్పు



దసరా పండుగను పురస్కరించుకుని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావుకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. విజయదశమి పర్వదినం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ ప్రతి ఒక్కరికీ విజయాలను అందించాలని అన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావుతో ఆత్మీయంగా మాట్లాడి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు చక్రపాణి, కుమార్ గౌడ్, హుస్సేన్, వెంకట్ రామ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, శేఖర్ రెడ్డి, మహేష్, ఫయాజ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పండగ వేళ మద్యం విక్రయాలు రూ.62.99 కోట్లు!

- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో దసరా, బతుకమ్మ పండగల సందర్భంగా భారీ అమ్మకాలు
- కరీంనగర్‌లో అత్యధికంగా రూ.20.70 కోట్ల విక్రయాలు

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 22

దసరా, బతుకమ్మ పండగల సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మద్యం విక్రయాలు భారీగా నమోదయ్యాయి. నాలుగు జిల్లాల పరిధిలో కలిపి మొత్తం రూ.62.99 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్లు వివరాలు వెల్లడిస్తున్నాయి. పండగల నేపథ్యంలో మద్యం దుకాణాలు, బార్లలో విక్రయాలు జోరుగా సాగాయి.

నాలుగు జిల్లాల్లో అమ్మకాల వివరాలు ఇలా..

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నాలుగు జిల్లాల వారీగా మద్యం విక్రయాలను పరిశీలిస్తే కరీంనగర్ జిల్లాలో అత్యధికంగా రూ.20.70 కోట్ల అమ్మకాలు నమోదయ్యాయి. పెద్దపల్లి జిల్లాలో రూ.16.13 కోట్లు, జగిత్యాల జిల్లాలో రూ.15.25 కోట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో రూ.10.91 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగినట్లు సమాచారం.

76 బార్లు.. 287 వైన్స్ దుకాణాలు

ఉమ్మడి జిల్లాలోని 76 బార్లు, 287 వైన్స్ దుకాణాల ద్వారా పండగల సమయంలో మద్యం విక్రయాలు సాగాయి. పండగల సందర్భంగా వినియోగదారుల రద్దీ పెరగడంతో మద్యం వ్యాపారం గణనీయమైన స్థాయిలో జరిగినట్లు తెలుస్తోంది. మొత్తంగా దసరా, బతుకమ్మ పండగల వేళ మద్యం విక్రయాలు రూ.62.99 కోట్లకు చేరడం వ్యాపార రంగంలో చర్చనీయాంశంగా మారింది.

బెల్లంపల్లి ఏరియాకు తొలిసారి విచ్చేసిన సివిల్ జీఎంకు ఘన సన్మానం



(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజా తీర్పు--తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబరు 22

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం జనరల్ మేనేజర్ (సివిల్) శ్రీ ఆర్. సతీష్ బాబు సివిల్ జీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా బెల్లంపల్లి ఏరియాలోని గోలేటికి విచ్చేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియా సివిల్ కాంట్రాక్టర్ల తరఫున ఆయనకు ఘనంగా సన్మానం చేసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగానికి చెందిన ఎస్ఈ శ్రీధర్, ఏఈ క్రాంతి, సివిల్ సూపర్‌వైజర్లు, సివిల్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. కాంట్రాక్టర్లు ముక్కు గోపికృష్ణారెడ్డి, శివారెడ్డి, అల్లాడి రాజేష్, తోలేటి తిరుపతి, రామగోని మహిధర్ గౌడ్, ముత్యాల పైడిధర్, పరకాల సాగర్ గౌడ్, మోడెం నర్సాగౌడ్, కామణి శ్రీనివాస్, మొండయ్య, దుర్గారావు, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొని సివిల్ జీఎం ఆర్. సతీష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

లక్ష్యం మేరకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్

(బుగ్గ కృష్ణమూర్తి ప్రజాతీర్పు , సిరిసిల్ల) అక్టోబర్ 22,



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని బ్యాంకులు ప్రభుత్వ లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ సమావేశాన్ని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు. ముందుగా వ్యవసాయం, గృహ, విద్య రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలు, మహిళా సంఘాలకు రుణాల పంపిణీ, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, పీఎం విశ్వకర్మ అమలు, పురోగతి, లక్ష్య సాధన పై బ్యాంకుల వారీగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలోని బ్యాంకులు తమకు కేటాయించిన అన్ని విభాగాల రుణాల లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. వ్యవసాయ, విద్య, స్వయం ఉపాధి, గృహ తదితర రుణాల పంపిణీ లక్ష్యం 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాలకు రుణం ఇవ్వాలని ఆదేశించారు. ఆర్ సేథీ ఆధ్వర్యంలో ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారో ఆరా తీశారు. వివిధ శాఖలు, పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఇప్పటి వరకు 13 విభాగాల్లో 314 మందికి శిక్షణ ఇచ్చిన సంస్థ ప్రతినిధులను అభినందించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి స్వయం ఉపాధి పొందేలా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు ఇస్తున్న రుణాలపై సమీక్ష చేశారు. మహిళలు తీసుకుంటున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో మహిళా సంఘాలకు ప్రభుత్వ రుణాలపై అవగాహన కల్పించాలని, అర్హులైన వారికి రుణాలు ఇప్పించాలని ఆదేశించారు. ఎల్ నినో నేపథ్యంలో బ్యాంకులు అర్హులైనవారికి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలోని ఆయా బ్యాంకర్లు.. జిల్లా అధికారులు సమన్వయంతో ప్రజలకు పథకాలు అందించాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పై వినియోగదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఎల్ డీ ఎం రాజీవ్ కుమార్, ఆర్ బీ ఐ ఎల్ డీ ఓ చేతన్ ఎం గోరేఖర్, నాబార్డ్ డీ డీ ఎం దిలీప్ చంద్ర, యూ బీ ఐ బ్యాంక్ అధికారి కృష్ణమాచారి, ఆయా బ్యాంకుల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రాధాన్యంగా.. పాలనలో సమన్వయమే లక్ష్యంగా!

- జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన గరిమ అగ్రవాల్‌కు ఏడాది పూర్తి...
- సంక్షేమ పథకాల అమలు.. అభివృద్ధి పనుల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి.

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ ప్రజాతీర్పు, సిరిసిల్ల) అక్టోబర్ 22



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా గరిమ అగ్రవాల్ పదవీ బాధ్యతలు చేపట్టి నేటికీ ఏడాది పూర్తయింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం, అభివృద్ధి పనులను పర్యవేక్షించడం, ప్రజా సమస్యల పరిష్కారం, అధికార యంత్రాంగం మధ్య సమన్వయానికి ప్రాధాన్యం ఇవ్వడం జిల్లా పరిపాలనలో కీలక అంశాలుగా నిలుస్తున్నాయి.

సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యం.


ఇందిరమ్మ ఇళ్ల పథకం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశుధ్యం వంటి రంగాల్లో ప్రభుత్వ లక్ష్యాలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా సంబంధిత శాఖల సమన్వయం అవసరం. అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందించడం, ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షించడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం వంటి అంశాలు ప్రజా సంక్షేమంలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

అభివృద్ధి పనులు.. ప్రజా సమస్యలపై దృష్టి.

రోడ్లు, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీలు, విద్యా, వైద్య సదుపాయాల మెరుగుదలతో పాటు అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా పర్యవేక్షణ కీలకం. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, భూ సమస్యలు, రైతుల ఇబ్బందులు, సంక్షేమ పథకాల దరఖాస్తుల పరిష్కారంలో అధికారుల స్పందన కూడా పాలనకు గీటురాయిగా నిలుస్తుంది.

ముందున్న లక్ష్యాలు.. ప్రజల ఆశలు.

కలెక్టర్‌గా ఏడాది పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఇప్పటివరకు అమలైన సంక్షేమ పథకాలు, పూర్తయిన అభివృద్ధి పనులు, పరిష్కరించిన ప్రజా సమస్యల సమీక్షకు ప్రాధాన్యం ఉంది. రానున్న రోజుల్లో సంక్షేమ పథకాల పారదర్శక అమలు, గ్రామీణాభివృద్ధి, రైతుల సమస్యల పరిష్కారం, విద్యా--వైద్య సేవల మెరుగుదలపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చూడటం, అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేయడం, ప్రజా సమస్యలకు సకాలంలో పరిష్కారం చూపడం ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో మరింత ముందుకు సాగాలని ప్రజలు ఆశిస్తున్నారు.



సిపిఐ నాయకుడు బుట్టి శ్రీను దశదిన కర్మకు హాజరై నివాళులర్పించిన మేయర్ మూడు గణేష్

- సింగభూపాలెం గ్రామంలో బుట్టి శ్రీను చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు

భద్రాద్రి కొత్తగూడెం, సింగభూపాలెం, అక్టోబర్ 22 ప్రజా తీర్పు

సింగభూపాలెం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ నాయకుడు బుట్టి శ్రీను దశదిన కర్మ కార్యక్రమానికి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుట్టి శ్రీను చిత్రపటానికి పూలు సమర్పించి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఐ పార్టీ నాయకుడిగా గ్రామంలో, ప్రజల మధ్య పనిచేసిన బుట్టి శ్రీను మృతికి పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా బుట్టి శ్రీనుతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కోమారి వీర హనుమంతరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భూక్య దస్రు, జిల్లా , యూసఫ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి తాళ్లూరి ధర్మారావు, ఏఐటీయూసీ సుజాతనగర్ మండల అధ్యక్షుడు వీర్ల మల్లేష్ పాల్గొన్నారు. అలాగే సిపిఐ మండల నాయకులు జాన్ విక్టర్, పొదిల శ్రీను, బాబు, గోరంట్ల ధర్మ, బోడ రమేష్, బండి రమేష్, గడ్డం రాజేందర్, భూక్య కృష్ణ, మద్దెల పాపారావు, అమృత రావు, ఏసురత్నం, సర్వయ్య తదితరులు హాజరయ్యారు. వీరంతా బుట్టి శ్రీను చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.



యాసంగిలో వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

- రైతులకు కరీంనగర్ ఏఎంసీ ఛైర్మన్ ఆకుల నర్సన్న సూచన
- ఖేత్ బచావో అభియాన్‌పై వీడియో కాన్ఫరెన్స్

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 22

యాసంగి సీజన్‌లో వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలు సాగు చేయడం ద్వారా రైతులు నీటి వినియోగాన్ని తగ్గించుకోవడంతో పాటు సాగులో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించవచ్చని కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) ఛైర్మన్ ఆకుల నర్సన్న సూచించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగుపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 'ఖేత్ బచావో అభియాన్'పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కొత్తపల్లి రైతు వేదిక నుంచి కరీంనగర్ మార్కెట్ కమిటీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు, నీటి లభ్యతపై వాటి ప్రభావం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల సాగు ప్రాధాన్యతను వివరించారు. తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకోవాలని ఆకుల నర్సన్న కోరారు.



చెన్నారావుపేట మండల కేంద్రంలో ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేసిన రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట అక్టోబర్ 22 ప్రజా తీర్పు ప్రతినిధి

నర్సంపేట నియోజకవర్గం,చెన్నారావుపేట మండల కేంద్రంలో జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న పెద్దలను జనతా ట్రస్ట్ చైర్మన్ డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పరామర్శించారు. వారి ఆరోగ్య బాగోగులు తెలుసుకొని, అనంతరం వారికి ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని కంటి సమస్య ఉన్న ప్రతి ఒక్కరికి ఆపరేషన్ అవసరం అయితే ఆపరేషన్ చేపిస్తానని,కంటి అద్దాలు అవసరం అయితే అద్దాల పంపిణీ చేస్తానని అన్నారు.వయస్సు లో పెద్దవారికి కంటి సమస్య లేకుండా ప్రతి రోజూ వాళ్ళ అవసర నిమిత్తం పనులు చేసుకునే విధంగా నర్సంపేట నియోజకవర్గంలో కంటి సమస్య ఎవరికి లేకుండా చెయ్యడమే నాయొక్క లక్ష్యం అని అన్నారు... ఈ కార్యక్రమంలో వనపర్తి మల్లయ్య,దుంకదువ్వ రంజిత్, సంగెం శంకర్,మురహరి విజయ్,అచ్చ దయాకర్, ఈదునూరి విజయ్, కందాల చంద్రమౌళి, మేరుగు కుమార్,లక్ష్మీనారాయణ, వీరేంద్రానాథ్, విరమాల్ల మహేందర్,మారాటి ఉప్పలయ్య,మేడి సంతోష్,వీరు,కాటి హరీష్,రాకం రాకేష్ ,పడిదం హరి కృష్ణ మరియు జనతా ట్రస్ట్ మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు...



పండుగ సాయన్న, కొమురం భీం చిత్రపటాలకు నేతల నివాళులు

మెదక్, అక్టోబర్ 22 (ప్రజా తీర్పు ప్రతినిధి):

తెలంగాణ వీరత్వానికి, పోరాట స్ఫూర్తికి ప్రతీకలుగా నిలిచిన పండుగ సాయన్న, కొమురం భీం జయంతి సందర్భంగా బుధవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజల హక్కుల కోసం, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన పండుగ సాయన్న జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అన్యాయాన్ని ఎదిరిస్తూ, ప్రజల పక్షాన నిలబడి తన ధైర్యసాహసాలతో చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు.అదేవిధంగా, ఆదివాసీల హక్కుల కోసం, జల్--జంగల్--జమీన్ నినాదంతో పోరాడిన కొమురం భీం త్యాగం, పోరాట పటిమ చిరస్మరణీయమని తెలిపారు. గిరిజనుల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని అన్నారు.పండుగ సాయన్న, కొమురం భీం వంటి మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, వారు చూపిన పోరాట మార్గంలో నడుస్తూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రలో వీరులవురి సేవలు, త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు,కౌన్సిలర్లు జుబేర్ అహ్మద్,దీపక్ కుమార్,మాజీ కౌన్సిలర్ మాయ.మల్లేశం,వివిధ మండలల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర భారతిలో ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

- ముదిరాజుల రాజకీయ, సామాజిక ఆత్మగౌరవానికి పెద్దపీట వేయాలి
- ముదిరాజులను బీసీ-ఏలో చేర్చే అంశంపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం -- సీఎం రేవంత్ రెడ్డిలి
- ట్యాంక్‌బండ్ పరిసరాల్లో పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాల ఏర్పాటుకు చర్యలు
- మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో విగ్రహాల పంపిణీ -- ఆగం పాండు ముదిరాజ్

హైదరాబాద్, అక్టోబర్ 22 (ప్రజా తీర్పు):



తెలంగాణ ప్రజా పోరాట వీరుడు, చారిత్రక మహనీయుడు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలను హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొనగా, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. పండుగ సాయన్న చిత్రపటానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. సాయన్న చరిత్ర, పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించే పాటలను ఆవిష్కరించారు.

ముదిరాజుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-ఏ గ్రూపులో చేర్చే అంశంపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని ప్రకటించారు. నిరుపేదల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన పోరాటయోధులు పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్యల విగ్రహాలను ట్యాంక్‌బండ్ పరిసరాల్లో ప్రతిష్ఠించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడం, మహనీయుల చరిత్రను గుర్తించి వారికి సముచిత గౌరవం కల్పించడం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ముదిరాజ్ సామాజిక వర్గ అభ్యున్నతి, బీసీలకు న్యాయమైన వాటా, రాజకీయంగా మరియు సామాజికంగా ఆత్మగౌరవాన్ని పెంపొందించే అంశాలపై చర్చ జరిగింది.

భావితరాలకు పండుగ సాయన్న చరిత్రను చేరవేయాలి

పండుగ సాయన్న చరిత్రను కేవలం జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా, ఆయన పోరాట స్ఫూర్తిని పాటలు, విగ్రహాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, పేదల సంక్షేమం కోసం పోరాడిన మహనీయుల చరిత్రను యువతకు పరిచయం చేయడం ద్వారా సామాజిక చైతన్యాన్ని పెంపొందించవచ్చని అభిప్రాయపడ్డారు.

మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో విగ్రహాల పంపిణీ

ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బాచుపల్లి మాజీ సర్పంచ్, పండుగ సాయన్న విగ్రహాల దాత ఆగం పాండు ముదిరాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొని విగ్రహాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆగం పాండు ముదిరాజ్ మాట్లాడుతూ.. పండుగ సాయన్న చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఆయన ఆశయాలను భావితరాలకు అందించడమే లక్ష్యంగా విగ్రహాల పంపిణీ, పాటల ఆవిష్కరణ వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ముదిరాజ్ సామాజిక వర్గంలో రాజకీయ, సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు, ఐక్యతను బలోపేతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. మహనీయులను గుర్తించడం, వారి చరిత్రను కాపాడుకోవడం, వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నట్లు తెలిపారు. బీసీలకు న్యాయమైన వాటా, ముదిరాజ్ సామాజిక వర్గ అభ్యున్నతి, మహనీయులకు సముచిత గౌరవం కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

పలువురు ప్రజాప్రతినిధుల హాజరు

ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, ఈటల రాజేందర్, ప్రభుత్వ సలహాదారు వీ. హనుమంతరావు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పండుగ సాయన్న 174వ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ముదిరాజ్ సామాజిక వర్గంలో చారిత్రక చైతన్యం, ఐక్యత, ఆత్మగౌరవాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రాధాన్యత సంతరించుకుంది. పండుగ సాయన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు పాటలు, విగ్రహాల ఏర్పాటు వంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.



జిల్లా పోలీస్ కార్యాలయంలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు

- పూల మాల వేసి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

(బుగ్గ కృష్ణమూర్తి ప్రజాతీర్పు సిరిసిల్ల) అక్టోబర్ 22

పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ మహేష్ బిగితే పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి,ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో సి.ఐ రవి, ఆర్.ఐ రమేష్, ఎస్.ఐ కిరణ్, ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అమర వీరుల దినోత్సవ సందర్భంగా ఆన్లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు, టేకులపల్లి) అక్టోబర్ 22



ప్రభుత్వ జూనియర్ కళాశాల టేకులపల్లి నందు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం " సందర్భంగా వారి స్మృతిలో ఏర్పాటుచేసిన " ఆన్లైన్ ఓపెన్ హౌస్ " కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు,కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆన్లైన్ ద్వారా పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసినటువంటి పోలీసు అధికారులను వారి సేవలను స్మరించుకుంటూ నివాళి అర్పించడం జరిగినది విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పోలీసు వారు ఉపయోగించే ఆయుధాలు పథకాలు, పౌరులకు పోలీసు వారు చేసే సేవా కార్యక్రమాలను సవివరంగా తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం పవన్ కుమార్, టేకులపల్లి ఎస్సై టి తిరుపతి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బానోత్ బాబురావు, స్టూడెంట్ కౌన్సిలర్ ముంతాజ్ అలీ, అధ్యాపకులు బసవమ్మ, సత్యవతి, శంకర్రావు, వేణుగోపాల్, శ్రీనివాసరావు, యాకూబ్, వరలక్ష్మి, ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు, సంజీవరెడ్డి, విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 22.



తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత.. యాసంగిలో వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వచ్చే ఎనిమిది నెలల నీటి అవసరాలకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం జగిత్యాల ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు. జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, చెరువులు, ఇతర నీటి వనరుల నీటిని తాగునీటి అవసరాల కోసం కాపాడుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా వచ్చే జూన్ వరకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత ఖరీఫ్ పంటలను కాపాడేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. యాసంగిలో ఎస్ఆర్ఎస్పీ నుంచి సాగునీరు విడుదల చేసే అవకాశం లేనందున వరి సాగును ప్రోత్సహించవద్దని, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలని ఆదేశించారు. భూగర్భ జలాలను పరిరక్షించడంతో పాటు కూరగాయల సాగును పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తూ, వారికి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్. వాణి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వడుగు గోపాలరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులు

- కుటుంబ సభ్యులతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండే వీర హనుమంతరావు

భద్రాద్రి కొత్తగూడెం, కొత్తగూడెం, అక్టోబర్ 22 ప్రజా తీర్పు

కొత్తగూడెంలోని పీఆర్ఏసీ ఫంక్షన్ హాల్‌లో పురగిరి క్షత్రియ పెరిక సంఘం సభ్యుడు వడుగు గోపాలరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు, ఖైరతాబాద్ పెరిక హాస్టల్ ఉపాధ్యక్షుడు మండే వీర హనుమంతరావు హాజరై వడుగు గోపాలరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, సంఘ పెద్దలు గోపాలరావుతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడుగు రామ్మోహన్ రావు, వడుగు సురేష్ కుమార్, వడుగు పుల్లారావు, కోమారి రవీందర్, కోమారి సాయి భార్గవ్‌తో పాటు కుటుంబ సభ్యులు, సంఘ పెద్దలు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మాజీ హోంమంత్రి దేవేందర్ గౌడ్‌ను కలిసి జన్మదిన ఆశీర్వాదాలు పొందిన కొంపల్లి మాజీ సర్పంచ్

కొంపల్లి, అక్టోబర్ 22, ప్రజా తీర్పు



మాజీ హోంమంత్రి దేవేందర్ గౌడ్‌ను కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన సందర్భంగా ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా దేవేందర్ గౌడ్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు. పెద్దల ఆశీస్సులు, మార్గదర్శకత్వం జీవితంలో మరింత ముందుకు సాగేందుకు స్ఫూర్తినిస్తాయని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో జరిగింది. జన్మదిన వేళ పెద్దల ఆశీర్వాదాలు పొందడం పట్ల జిమ్మి దేవేందర్ ఆనందం వ్యక్తం చేశారు.



గోదావరి బ్రిడ్జి వద్ద దుర్గామాత విగ్రహాల నిమజ్జన బందోబస్తును పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 22

గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరి బ్రిడ్జి వద్ద దుర్గామాత విగ్రహాల నిమజ్జనం సందర్భంగా చేపట్టిన భద్రతా ఏర్పాట్లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్‌తో కలిసి బుధవారం అర్ధరాత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించి, బందోబస్తు విధులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించాలని సంబంధిత అధికారులకు సూచించారు. బందోబస్తు నిర్వహణలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.



బదిలీపై వెళ్తున్న ఎస్సై అరుణ్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ నాయకుల సన్మానం.

నర్సంపేట అక్టోబర్ 22 ప్రజా తీర్పు ప్రతినిధి

నర్సంపేట పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా రెండు సంవత్సరాల కాలం బాధ్యతలు నిర్వహించి, విధుల నిర్వహణలో సామాన్య ప్రజలకు సమస్యల పరిష్కార దిశగా తన బాధ్యతలు నిర్వహించి,పట్టణ ప్రజల మన్ననలు పొందిన ఎస్సై అరుణ్ కుమార్ బదిలీలల్లో భాగంగా జనగాం జిల్లా స్టేషన్ ఘన్ పూర్ కు బదిలీ అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సంపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో శాలువాతో సత్కరించి , పుష్పగుచ్ఛం అందించి మెమెంటో బహుకరణ చేయడం జరిగింది సన్మాన కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వేముల సాంబయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండెం రతన్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండరాజు ,కాంగ్రెస్ పార్టీ పట్ట నాయకులు వేముల బిక్షపతి, సబ్బాని రాజు తదితరులు పాల్గొన్నారు.



మద్రాస్ తండాలో 'తండా నిద్ర' కార్యక్రమ పోస్టర్ల ఆవిష్కరణ

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) అక్టోబర్ 22

టేకులపల్లి మండలం మద్రాస్ తండా గ్రామంలో ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న తండా నిద్ర కార్యక్రమ పోస్టర్లను జిల్లా అధ్యక్షులు పాపావత్ రాందాస్ నాయక్‌లిశ్రీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ పోస్టర్లను సేవాలాల్ సేన రైతు సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్, జిల్లా అధ్యక్షులు మాలోత్ శివ నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సేవాలాల్ సేన నాయకులు మాట్లాడుతూ, గిరిజన తండాల్లో నెలకొన్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం, గిరిజనుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించడం, తండాల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.తండా నిద్ర' కార్యక్రమం ద్వారా తండాల్లోని ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సేవాలాల్ సేన నాయకులు, కార్యకర్తలు, గిరిజన సంఘాల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సేన జిల్లా అధ్యక్షుడు రాందాస్ నాయక్, రైతు సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్, జిల్లా అధ్యక్షులు శివ నాయక్, గణేష్ మహారాజ్ స్వామి, రమేష్ నాయక్, లాల్ సింగ్ నాయక్, దాసు నాయక్, మంగిత్య నాయక్, కోటి , రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సేవా కార్యక్రమాలతో భాగ్యలక్ష్మి చారిటబుల్ ఫౌండేషన్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 21

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి గత రెండేళ్లుగా నిరంతరం సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ భాగ్యలక్ష్మి చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బెల్లంపల్లి పట్టణంలోని రహదారులపై విధులు నిర్వహిస్తున్న ప్రజలు, పోలీస్ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది, విలేకరులకు బెల్లం నీటిని పంపిణీ చేశారు. అనంతరం అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నవీన్ అనే వ్యక్తికి వైద్య సహాయం అందించేందుకు ఫౌండేషన్ సభ్యులు నిధులు సేకరించారు. సేకరించిన సుమారు రూ.2,000లను బుధవారం ఉదయం నవీన్‌కు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న నవీన్‌కు తనవంతు సహాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ మంతెన శివ, కో-ఫౌండర్ మంతెన ప్రశాంత్, వాలంటీర్లు గోమాస వంశీ, కొరియోగ్రాఫర్ ప్రవీణ్, రాసకొండ వంశీ, మంతెన లక్ష్మణ్, ఆరపల్లి రమేష్, ఎంసీపీఐ పార్టీ అధ్యక్షుడు సబ్బళ్ల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



దశ దిన ఖర్మ కార్యక్రమానికి హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్

నర్సంపేటరూరల్ , చెన్నారావుపేట, అక్టోబరు 22 ప్రజా తీర్పుప్రతినిధి:

నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన మోకుదెబ్బ జిల్లా కోశాధికారి మర్ద గణేష్, రమేష్ గౌడ్, కమలాకర్ గౌడ్ ల తండ్రి కీ.శే.మర్ద లక్ష్మి నర్సయ్య గౌడ్(చిన్న)దశ దిన ఖర్మ కార్యక్రమం గురువారం జరిగింది.గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కీ.శే.లక్ష్మి నర్సయ్య గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదా నందం గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి కందుల శ్రీనివాస్ గౌడ్,జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, నర్సంపేట మండల అధ్యక్షులు జనగాం మల్లి కార్జున్ గౌడ్,చింతల రాజు గౌడ్,తడుక కొమురయ్య గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షులు గోడిశాల వెంకటేష్ గౌడ్, మర్ద సతీష్ గౌడ్, కక్కెర్ల సూరయ్య గౌడ్, జనగాం సాయి కుమార్ గౌడ్, మర్ద రవి గౌడ్, మర్ద సతీష్ గౌడ్, గోడిశాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పద్మానగర్‌లో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం.. 18 నెలల్లో పూర్తి

- నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 22

కరీంనగర్ నగరంలోని పద్మానగర్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పర్యవేక్షణలో నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరిశీలించి, నిర్మాణ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లను పనుల ప్రస్తుత పరిస్థితి, ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణం, ఇంకా చేపట్టాల్సిన పనులు, ఆలయ నిర్మాణం పూర్తయ్యే సమయం గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో చేపట్టనున్న నిర్మాణ దశలు, పనుల పురోగతిపై కాంట్రాక్టర్లు వివరించారు.

18 నెలల్లో ఆలయ నిర్మాణం పూర్తి

పద్మానగర్‌లో నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణాన్ని వచ్చే 18 నెలల్లో పూర్తి చేస్తామని కాంట్రాక్టర్లు గంగుల కమలాకర్‌కు తెలిపారు. నిర్ణీత గడువులో పనులు పూర్తిచేసేలా ప్రణాళిక ప్రకారం నిర్మాణాన్ని కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కొత్తపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, స్థానిక కార్పొరేటర్ గడ్డి ప్రదీప్, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, బోనాల శ్రీకాంత్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పాపన్నపేటలో ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారుల ఆకస్మిక తనిఖీలు

నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ డీలర్లపై చర్యలు: జిల్లా వ్యవసాయ అధికారి

పాపన్నపేట/మెదక్, అక్టోబర్ 22, ప్రజా తీర్పు ప్రతినిధి):



మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి కే. దేవ్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ విషయాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి పి. శ్రీనివాస్ రాజు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాల్లోని రిజిస్టర్లు, గోదాములను అధికారులు పరిశీలించారు. ఎరువుల నిల్వలు, విక్రయాల వివరాలు, రికార్డుల నిర్వహణపై తనిఖీలు చేపట్టారు. ఎరువుల విక్రయాల్లో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని డీలర్లకు సూచించారు. ఎరువులను తప్పనిసరిగా ఎఫ్ఎఫ్ఎస్ (ఖీఖీూ) యాప్ ద్వారానే విక్రయించాలని, విక్రయాలకు సంబంధించిన రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల విక్రయాలు చేపట్టరాదని హెచ్చరించారు. వరి విత్తనాల విక్రయాల విషయంలోనూ సంబంధిత నిబంధనలను పాటించాలని సూచించారు. ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు పాల్పడినా, నిబంధనలు ఉల్లంఘించినా సంబంధిత లైసెన్స్‌దారులపై తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. రైతులకు ఎరువులు సక్రమంగా అందేలా, విక్రయాల్లో పారదర్శకత ఉండేలా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ శాఖ ఏఈఓలు అసిఫ్, సంతోష్ కుమార్, డీలర్ ఆర్. రవీందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోం

- కేసులు కొట్టివేసే వరకు న్యాయపోరాటం చేస్తాం
- మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 22)



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన పేరుతో రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడటం సిగ్గుచేటని, ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కేసులతో వేధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ విమర్శించారు. కోహెడ మండలం ధర్మసాగర్‌పల్లి గ్రామంలో కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఆయన పరామర్శించి, పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష కార్యకర్తలను కేసులతో భయపెట్టాలని చూడటం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. కేసులు పెట్టినంత మాత్రాన బీఆర్ఎస్ కార్యకర్తలు వెనక్కి తగ్గరని, ఉద్యమాల నుంచి పుట్టిన బీఆర్ఎస్ పార్టీని బెదిరింపులతో అణచివేయడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు.

అధికారం శాశ్వతం కాదు ప్రజాసేవే అసలైన బాధ్యత.

ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి ఉపయోగించకూడదని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెడుతోందని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను రాజకీయ కక్షతో వేధించే విధంగా వ్యవహరించలేదని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని అన్నారు.

అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తాం

"బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోం. ప్రతి కార్యకర్త వెనుక పార్టీ అండగా ఉంటుంది. బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తాం. అవసరమైతే హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తాం. సంబంధిత కేసులు చట్టబద్ధంగా కొట్టివేయబడే వరకు మా పోరాటం కొనసాగుతుంది. కార్యకర్తలకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని సతీష్ కుమార్ స్పష్టం చేశారు.

బంధువుల ద్వారా పాలన సాగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

మండలాల వారీగా బంధువులను ముందుంచి, వారి ద్వారానే ప్రభుత్వ పనులు చేయించే విధానం రాజుల కాలం నాటి పాలనను తలపిస్తోందని సతీష్ కుమార్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి, నేరుగా ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అధికారులను, ప్రజలను పక్కనపెట్టి బంధువుల ద్వారా పాలన సాగించాలనుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. కరీంనగర్ నుంచి హుస్నాబాద్‌కు వచ్చి ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వారు ప్రజలకు వారధిగా ఉండాలి తప్ప, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరించకూడదని వొడితల సతీష్ కుమార్ హితవు పలికారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాల్సిన నాయకులు ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరించడం తగదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో అంతిమ అధికారం ప్రజలదేనని, అధికార పార్టీ నాయకుల అహంకారానికి ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ అండగా ఉంటుందని, బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరిధిలో అన్ని విధాలా పోరాటం చేస్తామని సతీష్ కుమార్ భరోసా ఇచ్చారు.



రోస్టర్‌లో మాలలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తాం

మాజీ మంత్రి సుద్దాల దేవయ్య

కోరుట్ల, అక్టోబర్ 22 ప్రజాతీర్పు

రోస్టర్ పాయింట్ల విధానంలో మాలలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి సుద్దాల దేవయ్య స్పష్టం చేశారు. బుధవారం రాత్రి జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో మాలల కోఆర్డినేషన్ ఆధ్వర్యంలో రోస్టర్ సవరణ సాధన కమిటీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సుద్దాల దేవయ్య మాట్లాడుతూ, ప్రస్తుత రోస్టర్ పాయింట్ల విధానం వల్ల మాలలకు ఉద్యోగ నియామకాలతో పాటు వివిధ రంగాల్లో అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోస్టర్ పాయింట్ల విధానాన్ని అమలు చేసిన తర్వాత భర్తీ చేసిన ఉద్యోగాల్లో మాలలకు దాదాపుగా ఒక్క ఉద్యోగం కూడా దక్కలేదని ఆయన పేర్కొన్నారు. మాలలకు సముచిత న్యాయం జరిగేలా రోస్టర్ పాయింట్ల విధానాన్ని సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వచ్చే నెలలో కోరుట్ల పట్టణంలో మెట్పల్లి పాత తాలూకా స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సుద్దాల దేవయ్య తెలిపారు. ఈ సమావేశంలో మగ్గిడి వెంకట నరసయ్య, ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, కాయితి నాగరాజు, సురేష్, సుద్దాల గౌతం, హనుమాండ్లు, బడే లక్ష్మణ్, ఉయ్యాల శోభన్, పంగ రాజేష్, భూపెల్లి నగేష్, సోమిడి మహేందర్, బొల్లం ప్రకాష్, తేలు నరేష్, సిరికొండ రాములు, శాతనాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



మాసాయిపేట, అచంపేటలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

(వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్) అక్టోబర్ 22.

రైతులకు మద్దతు ధర కల్పించి, వారి పంటలను సజావుగా కొనుగోలు చేసేందుకు మాసాయిపేట, అచంపేట గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ జ్ఞానజ్యోతి ప్రారంభించగా, ఈ సందర్భంగా రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎమ్మార్వో జ్ఞాన జ్యోతి, పాలకవర్గం,సొసైటీ డైరెక్టర్ ఊదండపురం నర్సింలు, ఆర్ఐలు, మాసాయిపేట పంచాయతీ కార్యదర్శి రాణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భూ భారతి అప్లికేషన్లు డిస్పోసల్ ప్రక్రియ నిర్ణిత కాలవ్యవధిలోపు పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్..

సిద్దిపేట అక్టోబర్ 22 (ప్రజా తీర్పు)

గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ అధికారులతో పలు అంశాలపైన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... భూ భారతి-రీ సర్వే ప్రక్రియ జిల్లాలో ప్రతి మండలంలోని ఎంపిక చేసిన 2 గ్రామాల్లో కొనసాగుతుందని, రిసర్వ్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, రోజు వారిగా సర్వే వివరాలను అప్లోడ్ చెయ్యాలని ఆదేశించారు. గ్రామాల్లో సర్వేయర్, లైసెన్స్ సర్వేయర్, జీపిఓ రోజు వారిగా 40 ఎకరాలు తప్పనిసరిగా సర్వే చెయ్యాలని ఆదేశించారు. ముందుగా గ్రామ సరిహద్దులు సర్వే చెయ్యాలని, సర్వే చేసిన వెంటనే ఎల్ ఆర్ ఇవ్వాలని తెలిపారు. భూ భారతి అప్లికేషన్లు డిస్పోసల్ ప్రక్రియ నిర్ణిత కాలవ్యవధిలోపు పూర్తి చేయాలని, పెండింగ్ అప్లికేషన్లు నవంబర్ 5వ తేదీ లోపు డిస్పోజల్ చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో ఆయా గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయి, రికార్డు ప్రకారం ఎంత, ఆక్రమణకు గురైన వివరాలను ప్రతి తహసీల్దార్ పూర్తి వివరాలను సేకరించాలని ఆదేశించారు. జిల్లాలో దేవాదుల ప్రాజెక్టు, గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల భూ సేకరణ వేగవంతం చెయ్యాలి. తహసీల్దార్ లాగిన్ లో జీవో-59 పెండింగ్ అప్లికేషన్స్ క్లియర్ చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీవోలు సదానందం చంద్రకళ రామ్మూర్తి, ఏడి సర్వేలను సుదర్శన్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఆయా మండల తాసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

హుస్నాబాద్ అక్టోబర్ 22 రవీందర్ ప్రజా తీర్పు



ఖరీఫ్ సీజన్ వరి కోతలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శి గద్దల రమేష్ విమర్శించారు. అక్కన్నపేట మండలంలోని గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దళారుల నుండి రైతాంగాన్ని ఆదుకోవాలని, ఇందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకోవాలని కోరారు. ఎల్ నినో ప్రభావం తో రైతులను ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టకపోవడం వల్ల విద్యుత్ను పారదర్శకంగా అందించకపోవడంతో రైతులు నిండా మునిగారని అన్నారు. మండలంలో ముందస్తు చర్యల్లో భాగంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకుండా జాప్యం చేస్తే పెద్ద ఎత్తున కార్యక్రమాలు, రాస్తారోకోలు నిర్వహించి ప్రభుత్వాన్ని స్తంభింప చేయడానికి వెనుకాడబోమని అన్నారు.



పేదల పక్షాన నిలిచిన ప్రజావీరుడు పండుగ సాయన్న

- పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

మెదక్, అక్టోబర్ 22, (ప్రజా తీర్పు ప్రతినిధి)

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్, పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ప్రజల జానపద చరిత్రలో పేదల పక్షాన నిలిచి, అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రజావీరుడిగా పండుగ సాయన్న ప్రత్యేక గుర్తింపు పొందారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పేదలకు అండగా నిలవడం, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడటం ఆయన జీవితంలో ప్రధానమైన విలువలని గుర్తుచేశారు. పండుగ సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, సమాజంలో సమానత్వం, మానవత్వం, సేవాభావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఎస్పీ తెలిపారు. ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ, బలహీన వర్గాలకు అండగా నిలవడం ద్వారా ఆయన ఆశయాలను భావితరాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, సీఐ సందీప్ రెడ్డి, ఎస్సై లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కోరుట్లలో ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలు

- పేదల పక్షాన నిలిచిన పోరాట యోధుడు పండుగ సాయన్న: ముదిరాజ్ సంఘం నాయకులు

కోరుట్ల అక్టోబర్ 22 ప్రజాతీర్పు

కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌరస్తాలో తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పండుగ సాయన్న ముదిరాజ్ అన్యాయంపై పోరాడి, నిరుపేదల పక్షాన నిలిచిన బహుజన పోరాట యోధుడని పేర్కొన్నారు.పాలకుల దోపిడీని ఎదిరిస్తూ, పేద ప్రజల ఆకలి తీర్చడం, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. పండుగ సాయన్న ముదిరాజ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రెచ్చగొట్టే వాక్యాలు చేయడం సరికాదు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శెట్టి సుధాకర్ పటేల్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 22)



యువతను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడశీ మాజీ శాసనసభ్యులు ఒడితెల సతీష్ కుమార్ కు తగదని కాంగ్రెస్ నాయకులు హితావు పలికారు. కోహెడ మండలం ధర్మసాగర్ పల్లె గ్రామంలో దసరా పండుగ సందర్భంగా బిఆరెస్ నాయకులు మహిషాసురుని రూపంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి ఫోటోలు పెట్టి దహనం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టిన యువకులను ప్రోత్సహించే విధంగా మాట్లాడిన సతీష్ కుమార్ వెంటనే క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శెట్టి సుధాకర్ పటేల్, సర్పంచ్ ల ఫోరమ్ కన్వీనర్ కరివేద చంద్రారెడ్డి, మంద ధర్మయ్య, దొమ్మాట జగన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇక్కడ జరిగిన వాస్తవాలను తెలుసుకోకుండా సతీష్ కుమార్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. మీ పార్టీలో మీ వెనకాల తిరిగే కొంత మంది నాయకులు వచ్చి వీడియోలో ఉన్నవారిని కాకుండా చూడాలని మా దృష్టికి తీసుకువస్తే వారి ఆలోచన మేరకు మా వంతుగా పోలీసులతో మాట్లాడి అందరిని కాకుండా ఇందులో ప్రమేయం ఉన్నవారీ పై మాత్రమే చట్టానికి లోబడే విధంగా ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశాం. హుస్నాబాద్ నియోజకవర్గంలో చెల్లని రూపాయి ఎవ్వరో నియోజకవర్గ ప్రజలు మొన్నటి శాసనసభ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. అది తెలుసుకోకుండా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న తెలంగాణ ఉద్యమ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించబోమని పేర్కొన్నారు. మా పార్టీలో కూడా యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ విభాగం ఉంది కానీ మీలాగా రెచ్చగొట్టే విధంగా ప్రేరేపించే స్వభావం మాకు లేదని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి తట్టుకోలేక మతి భ్రమించి మాట్లాడుతున్నారని ద్వజమెత్తారు. సతీష్ బాబు మీరు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు విండజపల్లి స్త్రతీఖ-ఖుఅఅఎఅవ వస్తె ఒక వితంతువు కుమారుడు మా అమ్మగారికి వితంతు ఫించన్ వస్తలేదని అడుగుతే అక్కడ లేని నన్ను, వారి కుమారునితో పాటు ఇంకో ఇద్దరి పై అక్రమ కేసులు బనాయించి రాక్షస ఆనందం పొందిన మీరు మా నాయకుని గురించి మాట్లాడటం మీ అవివేకం. ఇక్కడ జరిగిన వాస్తవాలు తెలుసుకోకుండా అయిదుగురు వ్యక్తుల పై మాత్రమే కేసులు పెట్టి మిగతా వ్యక్తుల పై కూడా కేసుల పెట్టకుండా వదిలి పెట్టారని యువతను రెచ్చగొట్టే రీతిలో మీరు మాట్లాడిన తీరును చూస్తేనే అర్థం అవుతుంది. మీరు మాట్లాడిన వాక్యాలను రేపటిలోగా వెనక్కు తీసుకొని యువతకు క్షమాపణ లు చెప్పాలని లేనిచో రేపు జరుగబోయే పరిణామాలకు మీరే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్,వేల్పుల వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ సెల్ నాయకులు చింతకింది శంకర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివారెడ్డి,ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు సనత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆవుల మహేందర్, గుండారెడ్డి పల్లె గ్రామ శాఖ అధ్యక్షులు జప రాజిరెడ్డి గాజుల రవీందర్ యూత్ కాంగ్రెస్ నాయకులు మంద వంశీ తదితరులు పాల్గొన్నారు.



దత్తన్న అలయ్-బలయ్ వేడుకల్లో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా) అక్టోబర్ 22

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అత్యంత ఘనంగా నిర్వహించిన "దత్తన్న అలయ్-బలయ్ – దసరా సమ్మేళనం 2026" వేడుకల్లో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని, ఆప్యాయతలను, మత సామరస్యాన్ని చాటిచెప్పే ఈ గొప్ప వేదికపై ప్రముఖులతో కలిసి పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, పంజాబ్ రాష్ట్ర గవర్నర్ గులాబ్ చంద్ కఠారియా, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రివర్యులు జీ. కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, సీనియర్ నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు



కరీంనగర్‌లో ఘనంగా అలయ్ బలయ్ కార్యక్రమం

- సామాజిక ఐక్యత, స్నేహభావానికి ప్రతీకగా ఆత్మీయ సమ్మేళనం

(జక్కుల శ్రీకాంత్, ప్రజా తీర్పు ప్రతినిధి, కరీంనగర్) అక్టోబరు 22:

కరీంనగర్ పట్టణ అభ్యుదయ సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరానికి చెందిన వైశ్య ప్రముఖులు, వివిధ సంఘాల ప్రతినిధులు, మహిళలు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వివిధ వర్గాల మధ్య స్నేహసంబంధాలు, సోదరభావం, సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. పలువురు ప్రముఖులు పరస్పరం ఆప్యాయంగా పలకరించుకుంటూ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య ప్రముఖులు కన్నకృష్ణ, చిదుర సురేష్, చిట్టుమల్ల శ్రీనివాస్, శివనాథుని శ్రీనివాస్, తొడుపునూరి కరుణాకర్, కొమురవెల్లి వెంకటేశం, బచ్చు భాస్కర్, నలుమాచు సుదర్శన్, చకిలం స్వప్న, నగునూరి రాజేందర్, కొల్లూరి హరిప్రసాద్, కాచం రమేష్, దొంతుల మనోహర్, సూర శ్రీనివాస్, గర్రెపల్లి శ్రీకాంత్, యాద కృష్ణ, నలమాచు విజయ్, యాంసాని అశోక్, మాడూరి మల్లేశం, గుండా ప్రభాకర్, గుడిసె రాజేంద్రప్రసాద్, కొలిపాక శ్రీనివాస్, యెల్లెంకి ప్రదీప్, కేశెట్టి మహేష్, పెద్ది శ్రీనివాస్, పైడా శ్రీనివాస్, రాచమల్ల భద్రయ్య, కార్పొరేటర్ రమ్యశ్రీతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు, మహిళలు, సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పట్టణ అభ్యుదయ సంఘాల అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు.



ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన వరంగల్ సీపీ

- పోలీస్ స్టేషన్ నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వర్తించాలి

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్, ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలో భాగంగా స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శుఖూర్‌కు సీపీ పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సిబ్బంది తమ విధుల పట్ల పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంలో నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో వరంగల్ ఇన్‌చార్జి ఏసీపీ నర్సింహారావుతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సంపేట పట్టణ ఎస్సైగా దొగ్గల నిహారిక బాధ్యతల స్వీకరణ

నర్సంపేట అక్టోబర్ 22 (ప్రజా తీర్పు క్రైమ్ న్యూస్ రిపోర్టర్ వెంకట్):



నర్సంపేట పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్సై)గా దొగ్గల నిహారిక గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన ఎస్సైల బదిలీల్లో భాగంగా మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నిహారిక నర్సంపేట పట్టణానికి బదిలీపై వచ్చారు. నర్సంపేట పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం వంటి అంశాల్లో ఆమె కీలకంగా వ్యవహరించనున్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకువచ్చి, పోలీసులకు సహకరించాలని పట్టణ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పట్టణ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిజమైన అర్హులైన పేద కుటుంబాలకు ఎంపిక చేయాలి

- తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ ఐఏఎస్ కి విన్నతి పత్రం

(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా) అక్టోబర్ 22



గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గృహ నిర్మాణ శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ ఐఏఎస్ ని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఇతర ఎమ్మెల్యేలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో గృహ నిర్మాణానికి సంబంధించిన పలు కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రధానంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, నిజమైన అర్హులైన పేద కుటుంబాలకు న్యాయం జరిగేలా లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. కౌకూర్‌లో ప్రతిపాదించిన ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి త్వరితగతిన భూమి పూజ నిర్వహించి, నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా పనుల్లో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. కౌకూర్ రాజీవ్ గృహకల్ప, వాంబే ఇళ్లకు తాగునీటి సౌకర్యం: కౌకూర్‌లోని రాజీవ్ గృహకల్ప, వాంబే గృహ సముదాయాల నివాసితులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. గృహ నిర్మాణ శాఖ, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (జలమండలి) అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, నివాసితులకు నిరంతర తాగునీటి సౌకర్యం కల్పించేలా ఓరేడ్ ట్యాంక్ ల నిర్మాణం , మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన గృహ వసతులు కల్పించడంతో పాటు, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు.అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు,కేపీ వివేకానంద గౌడ్, కాలేరు వెంకటేష, బండారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాసాయిపేటలో ఖాళీ ప్లాట్లలో పిచ్చిమొక్కలు.. పట్టించుకోని అధికారులు

- పాములు ఇండ్లలోకి వస్తున్నాయి మేము ప్రమాదంలో ఉన్నాము బాధితులు ఆవేదన

(వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్) అక్టోబర్ 22



మాసాయిపేట గ్రామంలో కాళీ ఇండ్ల స్థలాలలో విపరీతమైన చెట్లు పొదలు పెరిగి అందులో నుంచి పాములు,పందులు, దోమలు ఇంటిలోకి రావడం జరుగుతుంది. ఈ విషయంపై గ్రామ పంచాయతీ,ఎంపీడీవో కార్యాలయాలలో అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు అంటే ప్రజల పైన ఎంత నిర్లక్ష్యంతో ఉందో తెలుస్తుంది ప్రజలకు ఏమైనా మాకు సంబంధం లేదు అనే విధంగా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు దీనిపై పాలకవర్గంపై పట్టించుకోని సమస్యను పరిష్కరించాలని లేకపోతే పాము కాటు , దోమకాటు వల్ల భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున ఇటువంటి ప్రమాదం జరగకముందే వాటిని నిర్వీర్యం చేయాలని ప్రజలతో మమేకమై ఉండాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉంది కాబట్టి దీనిపై వెంటనే దృష్టి పెట్టి వాటిని ఆ పొదలను తొలగించి ప్రజల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్న ఒకవేళ వాటి తొలగించకపోతే అక్కడ ఏం జరిగినా ఆ కాలనీవాసులు పూర్తి బాధ్యత ప్రభుత్వ అధికారులు వహించవలసి ఉంటుందని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.



శ్రీ పండుగ సాయన్న జయంతి సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లో ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 22

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పండుగ సాయన్న జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఐ.ఏ.ఎస్. ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐ.ఏ.ఎస్. డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివరావు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, జిల్లా ఆడిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి.శివ ప్రసాద్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొని పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ముదిరాజ్ కుల సంఘం ప్రతినిధులు హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అలాగే వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది మరియు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని పండుగ సాయన్న కి నివాళులర్పించారు.





నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు... మూడు డిజే వాహనాలు సీజ్

నిజాంసాగర్ /అక్టోబర్ 22(ప్రజా తీర్పు):

మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామంలో అనుమతులు లేకుండా అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేయడంతో పాటు, వాటిని తొలగించాలని సూచించిన పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో పోలీసులు మూడు డీజే వాహనాలను సీజ్ చేయడంతో పాటు, విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులు, డీజే వాహనాల డ్రైవర్లపై కేసులు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 21వ తేదీ రాత్రి సుమారు 7 గంటల సమయంలో నర్వ గ్రామంలోని దుర్గామాత మండపం వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అధిక శబ్దంతో డీజే స్పీకర్లు ఏర్పాటు చేసినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు, అనుమతులు లేకుండా డీజేలు నిర్వహించరాదని, ఏర్పాటు చేసిన స్పీకర్లను తొలగించాలని సంబంధిత వ్యక్తులకు సూచించారు.అయితే, పోలీసుల సూచనలను పట్టించుకోకుండా డీజే స్పీకర్లను తొలగించకపోవడంతో పాటు, విధుల నిర్వహణకు ఆటంకం కలిగించినట్లు పోలీసులు పేర్కొన్నారు. దీంతో అక్కడ ఏర్పాటు చేసిన మూడు డీజే వాహనాలను సీజ్ చేసి, బాధ్యులపై కేసులు నమోదు చేశారు.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.గ్రామాల్లో పండుగలు, ఉత్సవాల సందర్భంగా డీజేలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, అవసరమైన అనుమతులు పొందాలని పోలీసులు సూచించారు.అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలని కోరారు.

వెనుగుమట్ల గ్రామంలో ఉరి వేసుకొని వివాహిత మృతి

(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్)అక్టోబర్ 22



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన సబ్బనేవేని మానస అలియాస్ కేతనవేని గాయత్రి (28) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కొన్ని సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన తిరుపతితో వివాహం జరిగింది. వివాహం అనంతరం భార్యాభర్తలు హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. దసరా పండుగ సందర్భంగా స్వగ్రామమైన వెనుగుమట్లకు వచ్చినారు. అయితే మృతురాలికి గత మూడు సంవత్సరాల నుండి మానసిక ఆరోగ్యం బాగా లేనందున హైదరాబాద్ మరియు ముంబై హాస్పిటల్లో చూపించి వైద్యం అందిస్తున్నారు. అయినప్పటికీ ఆరోగ్యం సహకరించక మానసిక స్థితి బాగా లేనందున ఈరోజు గురువారం మధ్యాహ్నం సుమారు 2:40 గంటల సమయంలో మానస అలియాస్ గాయత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని మృతి చెందినది మృతురాలి తండ్రి సబ్బనేవేని లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపెల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, గొల్లపెల్లి ఎస్సై ఎం. కృష్ణసాగర్ రెడ్డి దర్యాప్తు చేపట్టారు.

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అరవింద్ గారి కృషితో రంగాపేట్ ఒడ్డెర కాలనీకి హై మాస్ లైట్లు మంజూరు

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్)

అక్టోబర్ 22



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల్ రంగంపేట ఓడ్డెర కాలనీ గ్రామంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ అరవింద్ ధర్మపురి గారి ఎంపీ నిధులతో మంజూరైన హైమాస్ లైట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ ణతీ. బోగ శ్రావణి పాల్గొన్నారు. ఈ హైమాస్ లైట్స్ ను గ్రామ సర్పంచ్ సర్పంచ్ పల్లపు మాధవి-బాపురాజు, ఉప సర్పంచ్ చెల్లా లావణ్య-మల్లేశం ప్రారంభించారు. ప్రజల అవసరాలను గుర్తించి, కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రంగాపేట్ ఒడ్డెర కాలనీలో హైమాస్ లైట్ల ఏర్పాటుకు ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి మంజూరు చేయడం జరిగింది. ప్రజల భద్రత, సౌకర్యం కోసం మరో అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నిజామాబాద్ ఎంపీ శ్రీ ధర్మపురి అరవింద్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లపు మాధవి బాపురాజు, ఉప సర్పంచ్ చెల్లా లావణ్య మల్లేశం, దండుగుల వంశీ, బీజేయం జిల్లా ప్రధాన కార్యదర్శి దిటి వెంకటేష్, మత్స్యకార సెల్ జగిత్యాల జిల్లా కన్వీనర్ బద్దెల గంగరాజం, చిరంజీవి, కళ్యాణ్, నవీన్, అరుణ్, నర్సయ్య, గజ్జల నరేష్, బుచ్చయ్య, బొట్టు నాంపల్లి, ప్రసాద్, సురేష్, లవన్, యశ్వంత్, జశ్వంత్, అరుణ్, ఎల్లారెడ్డి, బాల శేఖర్, అజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన పేరుతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు

మాజీ ఎమ్మెల్యే పొడితల సతీష్ కుమార్

హుస్నాబాద్ అక్టోబర్ 22 రవీందర్ ప్రజా తీర్పు



ప్రజాపాలన పేరుతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడటం సిగ్గుచేటని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే పొడితల సతీష్ కుమార్ విమర్శించారు. గురువారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలంలో విలేకరుల సమావేశంలో సతీష్ కుమార్ మాట్లాడారు. కోహెడ మండలం ధర్మసాగర్‌పల్లి గ్రామంలో కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఆయన పరామర్శించి, పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష కార్యకర్తలను కేసులతో భయపెట్టాలని చూడటం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. కేసులు పెట్టినంత మాత్రాన బీఆర్ఎస్ కార్యకర్తలు వెనక్కి తగ్గరని, ఉద్యమాల నుంచి పుట్టిన బీఆర్ఎస్ పార్టీని బెదిరింపులతో అణచివేయడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు.అధికారం శాశ్వతం కాదని ప్రజాసేవే అసలైన బాధ్యత. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి ఉపయోగించకూడదని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెడుతోందని విమర్శించారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను రాజకీయ కక్షతో వేధించే విధంగా వ్యవహరించలేదని,ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోం. ప్రతి కార్యకర్త వెనుక పార్టీ అండగా ఉంటుంది. బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తాం. అవసరమైతే హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తాం. సంబంధిత కేసులు చట్టబద్ధంగా కొట్టివేయబడే వరకు మా పోరాటం కొనసాగుతుంది. కార్యకర్తలకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని సతీష్ కుమార్ గారు స్పష్టం చేశారు. మండలాల వారీగా బంధువులను ముందుంచి, వారి ద్వారానే ప్రభుత్వ పనులు చేయించే విధానం రాజుల కాలం నాటి పాలనను తలపిస్తోందని సతీష్ కుమార్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి, నేరుగా ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అధికారులను, ప్రజలను పక్కనపెట్టి బంధువుల ద్వారా పాలన సాగించాలనుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. కరీంనగర్ నుంచి హుస్నాబాద్‌కు వచ్చి ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వారు ప్రజలకు వారధిగా ఉండాలి తప్ప, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరించకూడదని పొడితల సతీష్ కుమార్ హితవు పలికారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాల్సిన నాయకులు ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరించడం తగదని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో అంతిమ అధికారం ప్రజలదేనని, అధికార పార్టీ నాయకుల అహంకారానికి ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ అండగా ఉంటుందని, బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరిధిలో అన్ని విధాలా పోరాటం చేస్తామని భరోసా కల్పించారు.

పండుగ సాయన్న 174వ,జయంతి వేడుకలు

- ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల...
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు

హుస్నాబాద్ అక్టోబర్ 22 రవీందర్ ప్రజా తీర్పు



నియోజకవర్గం కోహెడ మండలం భారత రాజ్యాంగ నిర్మాత బీ ఆర్ అంబేద్కర్ చౌరస్తా : బీసీల పోరాట యోధుడు, బహుజన నాయకులు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ, జయంతి వేడుకలకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పండుగ సాయన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు ముదిరాజుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పండుగ సాయన్న తన కాలంలో సామాజిక అసమానతలను, దోపిడీని ఎదిరిస్తూ పేదలు, బలహీన వర్గాల పక్షాన నిలిచిన ప్రజానాయకుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, అణగారిన వర్గాలకు అండగా నిలిచిన ఆయన జీవితం ప్రజల్లో ధైర్యాన్ని, ఆత్మగౌరవాన్ని నింపిందని పేర్కొన్నారు.పండుగ సాయన్న చరిత్రను భావితరాలకు అందించడంతో పాటు,ఆయన ఆశయాలను సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు.పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం నిర్వహించడం ద్వారా ఆయన సేవలకు, పోరాట స్ఫూర్తికి తగిన గుర్తింపు లభిస్తోందని రాజు అన్నారు. పండగ సాయన్న జయంతి కార్యక్రమాన్ని ముదిరాజ్ సమాజం ఐక్యతకు, మహనీయుల చరిత్రను స్మరించుకునే వేదికగా మలచాలని రాజు ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం, ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు ఎడ్ల పోచయ్య, మాజీ సర్పంచ్ కాయిత రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల్లో కరెంటు ఉచ్చులు పెడితే కఠిన చర్యలు

- పంటల రక్షణకు ప్రత్యామ్నాయ మార్గాలు అనుసరించాలి:
- ములుగు డీఎస్పీ రవీందర్..

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



అటవీ జంతువుల నుంచి పంటలను రక్షించుకునేందుకు పంట పొలాల్లో కరెంటు ఉచ్చులు ఏర్పాటు చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు డీఎస్పీ రవీందర్ హెచ్చరించారు. పంటల రక్షణ కోసం రైతులు ప్రమాదకరమైన పద్ధతులకు బదులుగా ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని సూచించారు. అటవీ జంతువుల కోసం పంట పొలాల్లో ఏర్పాటు చేసే కరెంటు ఉచ్చుల వల్ల మనుషుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతోందని డీఎస్పీ తెలిపారు. ఇలాంటి ఘటనల్లో కుటుంబ పెద్దలను కోల్పోయి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ తరహా చర్యలకు పాల్పడిన వారు చట్టపరమైన సమస్యలు ఎదుర్కొని జైలు పాలయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇటీవల ములుగు మండలంలోని జాకారం గ్రామ పంచాయతీ పరిధిలో పంట పొలాల్లో కరెంటు ఉచ్చుల కారణంగా ప్రాణనష్టం సంభవించిన ఘటనను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంటలను రక్షించుకునేందుకు కరెంటు ఉచ్చులు ఏర్పాటు చేసి అనవసరంగా చట్టపరమైన చిక్కుల్లో పడవద్దని డీఎస్పీ రైతులకు సూచించారు. ఎవరైనా కరెంటు ఉచ్చులు ఏర్పాటు చేసినట్లు తెలిసినా, కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

26 పట్టేశారు..

భారత్‌కు ఒక్క రోజే 26 మెడల్స్

2 స్వర్ణాలతో మెరిసిన ఆర్చర్ శీతల్

పారా ఆసియా గేమ్స్‌లో భారత క్రీడాకారులు అసాధారణ ప్రతిభతో దూసుకుపోతున్నారు. వైకల్యాన్ని అధిగమించి బరిలోకి దిగి పతకాల మోతలో పోటీ పడుతున్నారు. గురువారం ఒక్క రోజే 7 స్వర్ణాలు సహా 26 పతకాలు తెచ్చారు. ఇందులో రెండు చేతులు లేకున్నా.. ఆర్చరీలో అద్భుతాలు సృష్టిస్తున్న 19 ఏండ్ల యువ సంచలనం శీతల్ దేవి హైలైట్‌గా నిలిచింది. రెండు గంటల వ్యవధిలో రెండు స్వర్ణ పతకాలను కైవసం చేసుకొని తన ప్రతిభను మరోసారి చాటుకుంది.



కుష్టు లక్షణాలపై ప్రజలకు అవగాహన.. 14 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమం

(జక్కుల శ్రీకాంత్, కరీంనగర్, ప్రజా తీర్పు ప్రతినిధి) అక్టోబరు 22

కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి బాధితులకు సకాలంలో చికిత్స అందించాలనే లక్ష్యంతో కరీంనగర్‌లోని యూపీహెచ్‌సీ మోతాజ్‌ఖానాలో కుష్టు వ్యాధి గుర్తింపు ప్రచార కార్యక్రమాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజగోపాల్ రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల్లో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించడం, లక్షణాలను ముందస్తుగా గుర్తించడం, అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అక్టోబరు 22 నుంచి నవంబరు 4 వరకు 14 రోజుల పాటు ఈ ప్రచారం కొనసాగుతుందని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజలకు వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలకు సూచించనున్నారు. కుష్టు వ్యాధిని తొలిదశలో గుర్తించి వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకుంటే వైకల్యాలను నివారించవచ్చని వైద్యాధికారులు తెలిపారు. వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా, అపోహలను విడనాడాలని సూచించారు. చర్మంపై స్పర్శజ్ఞానం తగ్గిన మచ్చలు వంటి అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్ ఖాన్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



పేదల పక్షాన నిలిచిన ప్రజావీరుడు పండుగ సాయన్న

- భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో జయంతి వేడుకలు

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో

పేదల పక్షాన నిలిచి, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజావీరుడు పండుగ సాయన్న జీవితం, పోరాట స్ఫూర్తి సమాజానికి ఆదర్శమని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన పండుగ సాయన్న జయంతి వేడుకల్లో ఎస్పీ పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రజల జానపద చరిత్రలో పండుగ సాయన్నకు ప్రత్యేక గుర్తింపు ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పేదలకు అండగా నిలవడం, అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటం, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం కృషి చేయడం ఆయన జీవితంలోని ముఖ్యమైన విలువలని పేర్కొన్నారు. పండుగ సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎస్పీ అన్నారు. సమాజంలో సమానత్వం, మానవత్వం, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ, బలహీన వర్గాలకు అండగా నిలవడం ద్వారా ఆయన ఆశయాలను భావితరాలకు అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్, ఆర్ఐలు కాశీరాం, పూర్ణచందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఆంక్షలు...163 బీఎన్ఎస్ఎస్ అమలు..

అక్టోబర్ 24, 26 తేదీల్లో ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో




తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నిర్వహించే అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-××), అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టుల భర్తీ పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 అమలు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ తెలిపారు. అక్టోబర్ 24, 26 తేదీల్లో హనుమకొండ, కాకతీయ యూనివర్సిటీ, మామునూరు, నర్సంపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల చుట్టూ 500 గజాల పరిధిలో ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. అక్టోబర్ 24, 26 తేదీల్లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉత్తర్వులు అమల్లో ఉంటాయి. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షా సమయాల్లో మూసివేయాలి. కేంద్రాల చుట్టూ 500 మీటర్ల పరిధిలో లౌడ్‌స్పీకర్లు, మైకులు వినియోగించరాదు. విధుల్లో ఉన్న పోలీసు, సైనిక సిబ్బంది, హోంగార్డులు, నిజమైన అంత్యక్రియల ఊరేగింపులకు ఈ ఉత్తర్వుల నుంచి మినహాయింపు ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

226 కొట్టేశారు.. భారత్ రికార్డు ఛేజ్

- తొలి టీ20లో కివీస్‌పై విజయం
- శాంసన్, నమన్ మెరుపులు

న్యూజిలాండ్ గడ్డపై టీమిండియా పంజా విసిరింది. తొలి టీ20లోనే తమ బ్యాట్ పవర్ చూపెడుతూ.. రికార్డు ఛేజింగ్‌తో జెరా అనిపించింది. సంజూ శాంసన్ (33 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 67), నమన్ ధీర్ (15 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 42 నాటౌట్) తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా గురువారం జరిగిన తొలి పోరులో ఈ ఫార్మాట్‌లో తమ అత్యధిక పరుగుల లక్ష్య ఛేదనను నమోదు చేస్తూ.. 4 వికెట్లతో కివీస్‌పై ఘన విజయం సాధించింది. కివీస్ ఇచ్చిన 226 పరుగుల లక్ష్యాన్ని 6 వికెట్లు కోల్పోయి మరో రెండు బంతులు మిగిలుండగానే అందుకుంది.



రాజమౌళి 'వారణాసి'లో మరో స్టార్ హీరోయిన్.. ఆ అందాల భామతో మహేష్ బాబు రొమాన్స్

రాజమౌళి దర్శకత్వంలో , మహేష్ బాబు ప్రధాన పాత్రలో నటించిన 'వారణాసి' చిత్రం భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటి. ఈ చిత్రంలో మహేష్ బాబు హీరోగా, పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తున్నారు. ప్రియాంక చోప్రా ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించారు. ప్రియాంక చోప్రా భారతీయ నటి అయినప్పటికీ, ఆమె ప్రస్తుతం హాలీవుడ్‌లోనే ఎక్కువగా చురుకుగా ఉంటున్నారు. ఇదిలా ఉండగా, ఈ చిత్రంలో ప్రియాంక చోప్రాతో పాటు మరో హాలీవుడ్ నటి కూడా నటిస్తోందని తెలుస్తోంది. బ్రిటిష్ నటి డైసీ జెస్సికా ఎడ్గర్ జోన్స్ 'వారణాసి' చిత్రంలో ఒక కీలక పాత్ర పోషిస్తున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. మహేష్ బాబు, డైసీల మధ్య కొన్ని రొమాంటిక్ సన్నివేశాలు ఉన్నాయని, వారి కెమిస్ట్రీయే సినిమాకు ప్రధాన ఆకర్షణ అని అంటున్నారు. ఈ విషయంపై సోషల్ మీడియాలో చాలా చర్చ జరుగుతోంది.

సన్ ఫ్లవర్ తో రితికా నాయక్

ఢిల్లీలో పుట్టిన ఒడియా అమ్మాయి రితికా నాయక్. అశోకవనంలో అర్జున కల్యాణం, మిరాయ్ సినిమాలతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా సోషల్ మీడియా వేదికగా పలు ఫొటోలను పంచుకుందీ తార. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. కాగా ఇటీవలే వచ్చిన 'కొరియన్ కనకరాజు'తోనూ మంచి విజయం అందుకుంది. ప్రస్తుతం వరుణ్‌తేజ్‌తో కలిసి 'డ్యూయెట్' అనే సినిమాలో నటిస్తోంది.



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020